VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

704653

సంపుటి 25 సంచిక 135 | విజయవాడ 30—8—75 శనివారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతోసహా దినపత్రిక 25 పైసలు

STATE INFORMATION CENTRE ANDHRA PRADESH HYDERABAD.

ఉచితంగా పుస్తకాలు కావాలా?

ఒక మహోన్నతుని జీవిత చరిత్రను తెలిపే అందమైన ఉచిత పుస్తకం మీరు కావాలనుకుంటే మాకు వ్రాయండి పోస్టు ఖర్చులుకూడ మేమే భరించి ఆ అందమైన పుస్తకాన్ని మీకు ఉచితంగా పంపుతాము ఫార్ కార్నర్స్ పోసుబాక్స్ 315, విజయవాడ-2 FAR CORNERS

ఇదీలోకం

అయ్యగారు తెలుగు అక్షరాలు మర్చిపోయి పాతికేళ్ళయిందట పాపం యిప్పుడు మళ్ళీ నేర్చుకుంటున్నారు

సంవత్సరానికి రు.7 కోట్ల విదేశీ మారకం ఆదా

ఐ.ఒ.సి. దిగుమతి ప్రత్యామ్నాయ చర్యల ఫలితంగా

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ఢిల్లీకి వెలుపల హరిద్వారాబాద్‌లో నెలకొల్పబడిన భారత మూడవ, ఎరువుల, అభివృద్ధి కేంద్రం దిగుమతులకు ప్రత్యామ్నాయంగా అనేక రకాల కందెన తైలాలు గ్రీజులు అభివృద్ధి పరిచినందువల్ల సంవత్సరానికి రు. 7 కోట్లకు పైగా విదేశీ మారకం ఆదా అవుతుంది,

పై కేంద్రం విస్తృత ప్రాతిపదికపై ఎరువులను ఎరువులు జరిపిన తర్వాత, ఉత్పత్తి చేసిన ఎథాని ఉత్పత్తులలోకందెన తైలాలు ప్రత్యేక మూలకాలు రక్షణ శాఖ యంత్రాలు యంత్ర పరికరాలకు కనిమోగించే ఉత్పత్తి చేపట్టలు ఐ ఓ సి చైర్మన్ ఏ ఆర్ దాస్ గుప్తా తెలియజేశారు

కందెన తైలాలు అభివృద్ధి పరచడంతో పాటు చాలా నైపుణ్యంతో హరిత కిరోసిన్, పెట్రోల్, తదితర మోటారు వాహనాలలో దక్కు అదా అయ్యే ఎత్తులలో వాడుకొనే ఇంధనం విస్తృతాలతో సహా వివిధ పారిశ్రామిక అంశాలపై అధ్యయనం చేస్తోంది

ఇటువంటి ఈ పరిశోధన కేంద్రం దేశంలో మొట్టమొదటిది, వచ్చే రెండు సంవత్సరాల్లో పెట్రోలియం ఉత్పత్తులను ప్రయోజనకరంగా, నైపుణ్యంతో వినియోగించుకునేందుకు వీలుగా కమర్షియల్ అనేక సాంకేతిక పద్ధతులను తెలియచేస్తుంది

నూతన ఆర్థిక కార్యక్రమం అమలే నేటి కీలక కర్తవ్యం

అందుకు చొరవతీసుకోవాలని పార్టీశాఖలకు కమ్యూనిస్టుపార్టీ జాతీయసమితి పిలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ప్రధాని నూతన కార్యక్రమాన్ని అమలుపరచడానికి పార్టీ శాఖలు, ప్రజా సంఘాలు అట్టడుగు స్థాయినుంచి చొరవ ప్రదర్శించి కృషి చేయాలని భారత కమ్యూనిస్టుపార్టీ, జాతీయ సమితి పిలుపు యిచ్చింది నూతన కార్యక్రమాన్ని అమలు పరచడమే ప్రస్తుతం పార్టీ నిర్వర్తించవలసిన కీలక కర్తవ్యమని స్పష్టీకరించింది

జాతీయ సమితి ఆమోదించిన రాజకీయ తీర్మానం పై విధంగా పార్టీ కార్యకర్తలకూ ప్రజాసంఘాల కార్యకర్తలకూ విజ్ఞప్తి చేసింది

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వర రావు రాజకీయ తీర్మానాన్ని ఎత్రికలవారికి చదువు చేశారు

నూతన కార్యక్రమం అమలుకు అట్టడుగు స్థాయినుంచి తగిన పోరాట రూపాలు చేపట్టవలసిందిగా తీర్మానం పార్టీ సభ్యులను కోరుతున్నదని ఆయన తెలిపారు

అట్టడుగు స్థాయినుంచి ప్రారంభమయ్యే పోరాటాలు ఆర్థిక కార్యక్రమాన్ని విస్తారంగా అమలుపరచడానికి అవసరమైన విస్తృత ఉద్యమ నిర్మాణానికి దారితీస్తాయనితీర్మానం వివరించి ది

మితవాద అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు శక్తులు తిరిగి బయటకు విపరీత రూపాల్లో చర్యలు ప్రారంభించడానికి సిద్ధమవుతున్న దృష్ట్యా ఆర్థికకార్యక్రమం అమలు అవసరత మరింత పెరుగుతున్నదని హెచ్చరించింది

అభివృద్ధి నిరోధక శక్తుల మూలాలలో యథాపరిగణ ఎనిపేస్తూ అజ్ఞాతవాసంలో వుంటూనే కుట్రలూ, కుహకాలు ఎన్నుతున్నాయి ప్రచార యంత్రాంగంలోని ఉన్నత స్థానాల్లోఉన్న తమ మనుషులూ, ఏజెంట్ల ప్రాపుతో అశక్తులు కుట్రలు ఎన్నుతున్నాయి

అమెరికా సామ్రాజ్యవాదులు, సి ఐ ఏ దేశంలోని మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను రెచ్చగొడుతున్నాయి, ఉత్తేజమిస్తున్నాయి అందరందరిలోఅందచేస్తున్నాయి ఇదే సమయంలో మరో వైపు చైనా తన భారత వ్యతిరేక విద్రోహ వ్యూహాలను ఉధృతం చేసున్నదని అని తీర్మానం హెచ్చరించింది

వియత్నాం లావోస్, కాంబోడియా లలో పరాజయం చిత్తగించిన అమెరికా సామ్రాజ్యవాదులు బంగ్లాదేశ్ విద్రోహ చర్యల్లో విజయం పొందారు ఇప్పుడిక బంగ్లాదేశ్‌ను తమ స్థావరంగా చేసుకుని ఏన దేశంలోని ఈశాన్య ప్రాంతాన్ని అస్థిరీకరణకు గురిచేయడానికి కుట్రలు ఎన్నుతున్నారు.

ప్రమాదం మరింత పెరిగింది

బంగ్లాదేశ్ పరిణామ అనంతరం భారత దేశానికి మితవాదుల ప్రమాదం మరింత వాస్తవమైందని కమ్యూనిస్టుపార్టీ తీర్మానం హెచ్చరించింది

అమెరికా మితవాదులు చేసే వాదనలను ఆమోదించడానికి క్రమజీవులు ఏ మాత్రం సిద్ధంగా లేరని, ఇప్పుడు జరగవలసిందల్లా క్రమజీవులనుబహిష్కరించేమితవాదులకుట్రలను వ్యతిరేకంగానూ నూతన కార్యక్రమాన్ని అమలుపరచడానికి జనాలను సమీకరించడమేనని జాతీయ సమితి స్పష్టీకరించింది ఇందుకు కమ్యూనిస్టుపార్టీ కీలకమైన పాత్ర నిర్వర్తించాలని నిర్దేశించింది

కేంద్ర కార్యవర్గం దూరదృష్టి రాజకీయ ఎంతా, కర్తవ్యాన్ని ప్రాతిపదికపై మొత్తం పార్టీలో గట్టి ఐక్యతవున్నదని ఏ స్థాయిలో కూడా అసంతృప్తి, నిరాసన ఏ రూపంలోను లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు దేశంలోని కీలకమైన పరిస్థితిని ఎదుర్కోవడానికి పార్టీ పదాసిద్ధంగా వున్నదని కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీ, ఇతర దేశ భక్తి యుత, ప్రజాతంత్ర శక్తుల మధ్య అలాగే మితవాదులతో చెట్టపట్టా లేసుకుంటున్న నాయకు గల తామ పక్ష పార్టీలోని సవ్యమైన దోరణిగలవారి మధ్య ఐక్యతవృద్ధిచేసే దానినిమరింతవిస్తరించేయడమే ప్రస్తుత దశలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కర్తవ్యమని శ్రీ రావు వివరించారు.

నేటి ద్విముఖ పోరాటం

ఒకవైపు నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు పోరాటం జరుపుతూనే మరో వైపు నిరంకుశాధికారులు అత్యవసర పరిస్థితి అధికారాలను దుర్వినియోగం పరచడానికి వ్యతిరేకంగా కూడా భారత కమ్యూనిస్టుపార్టీ తన రూపాలలో పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన స్పష్టీకరించారు.

పార్లమెంటులోని కమ్యూనిస్టు పక్షం వచ్చే పార్లమెంటు సమావేశంలో మరి కొన్ని కీలకమైన రాజ్యాంగ సవరణలకోసం పోరాడుతుందని తెలిపారు

పార్లమెంటు అక్కరను నిలబెట్టడానికి, క్రమజీవులు, తదితర సామాన్య ప్రజాసమూహం ప్రయోజనాలను కాపాడడానికి రాజ్యాంగ సవరణలు కోరుతామని శ్రీ రావు చెప్పారు

రాజ్యాంగంలోని 32, 226 227 అర్టికళ్ళ సవరణకు తమపార్టీ పట్టిపెట్టిస్తుందని సూచనప్రాయంగా తెలిపారు

పోర్చుగల్

పోర్చుగల్ కమ్యూనిస్టుపార్టీకి సంపూర్ణ సంఘీభావాన్ని వ్యక్తంచేస్తూ జాతీయసమితితీర్మానాన్ని ఆమోదించిందని ఆ దేశంలో ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగదోయడానికి యెవరు ప్రయత్నించినా అంతర్యుద్ధం తప్పదని హెచ్చరించారు

పోర్చుగల్‌లో విదేశీ శక్తుల జోక్యానికి వ్యతిరేకిస్తూ జాతీయ సమితి తీర్మానం చేసింది.

(యు. ఎన్ ఐ)

రాష్ట్ర యువజన మహాసభలు ఎస్. కె. కృష్ణన్‌చే ప్రారంభం

హైదరాబాదు, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య 5 వ మహాసభలను సెప్టెంబరు 3 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ యస్ కృష్ణన్ ప్రారంభిస్తారు

అఖిలభారత యువజనసమాఖ్య అధ్యక్షులు, పార్లమెంటుసభ్యులు శ్రీ పి.కె తుంద్రిప్పన్ మహాసభకు హాజరవుతున్నారు

తర్వాత బెంగాల్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ గుయిదాస్ గుప్తా యువజన సమాఖ్య నడకాన్ని అంశాన్ని వివరిస్తారు

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ పిం రాజేశ్వరరెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొంటారు.

3 వ తేదీ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను ప్రముఖ అమ్యుదయి రచయిత డాక్టర్ పి శ్రీనివాసరెడ్డి ప్రారంభిస్తారు.

అనేక రాష్ట్రాల యువజన సమాఖ్య నాయకులు మహాసభకు సౌహార్ద ప్రతినిధులుగా హాజరయి తమ సందేశాలిస్తారు.

మన రాష్ట్రంలో యువజనులు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, 18 సంవత్సరాలకే ఓటు హక్కు, వరకట్నం, గ్రామీణ నిరుద్యోగం, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం అమలువంటి కీలక సమస్యలను మహాసభ చర్చిస్తుంది

ఇజ్రాయిల్ కు చావన్ హెచ్చరిక

లిమా, ఆగస్టు 29

ఇజ్రాయిల్ తన దురాక్రమణను ఆపి సంహరించుకొనకపోతే ప్రపంచ ప్రజాభిప్రాయముండు నేరస్తురాలిగా కలుస్తుందని భారత విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్ హెచ్చరించారు.

అలీన దేశాల మహాసభ నుద్దేశించి నిన్న ప్రసంగిస్తూ అరబ్ దేశాలతో శాంతంగా జీవించేందుకు ఇజ్రాయిల్ ఒప్పుకోవాలన్నారు.

ఐ రా స సమితి ఇజ్రాయిల్‌ను తొలగించాలన్న అంశంపై పార్లమెంట్ కొంతసేపు సభ్యులు ఈ విషయంలో తీవ్రస్థాయిలో వాదించారు. 19 అలీన దేశాలు సూచించిన విధంగా తొలగించాలని ఉగాండా, ట్యునీషియా సూచించాయి

శాంతియుత ఒప్పందంకోసం ప్రస్తుతం జరిగే ఎలాంటి యత్నమైన మంచిదేనని సైప్రస్ పేర్కొంది ఇజ్రాయిల్‌పై తీవ్ర ప్రమాదకరమని ఘానా తెలిపింది.

పశ్చిమాసియాపై మహాసభ మూడవ రోజున ఏర్పరచవలసి ఉన్న శాంతియుత కమిటీ విషయం లాంటిదా పడింది ఈ శాంతియుత కమిటీ యు పొందించే ముసాయిదా లిమా ప్రకటనలో చేర్చబడుతుంది. కమిటీలో ఈజిప్టు, సిరియా, భారత్ తదితర దేశాలు ఉండవలసి ఉంది

బంగ్లాదేశ్ జిల్లాల విభజన రద్దు

ఢాకా ఆగస్టు 29

బంగ్లాదేశ్‌లో ప్రస్తుతమున్న 19 జిల్లాలను 61 జిల్లాలుగా విభజించాలని షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రభుత్వం చేపట్టిన ఉత్తర్వును మధ్యంతర ప్రభుత్వం రద్దు చేసింది

[illegible] గవర్నర్లు, [illegible] కూడా రద్దయింది సెప్టెంబరు 1 నుండి కొత్తజిల్లా పద్ధతి అమలుకావలసివుంది ఆగస్టు 15 న సైనిక తిరుగుబాటు జరిగేనాటికి తిలా గవర్నర్లు ఢాకాలో శిక్షణ పొందుతున్నారు

బంగ్లాను సోవియట్ గుర్తించిందనడం తప్పుడు వార్త

మాస్కో, ఆగస్టు 29

బంగ్లాదేశ్‌ను సోవియట్ గుర్తించిందని విదేశాలలో వచ్చిన వార్తలు ఎక్కడా దాట్లు పట్టించేవిగా ఉన్నాయని ఇక్కడి అధికార వర్గాలు తెలిపినట్లు పి. టి ఐ కథనం

ఈ సమయంలో సోవియట్ పంథా బారిన్ పంథా మారిదిగనే ఉంది రెండు దేశాలకూ ఢాకాలో రాయబారులు పరస్పరం సంబంధాలున్నాయి ఇలాంటి సంబంధాలున్నట్లు పునరుద్ఘాటించడం కొన్ని దేశాలు త్వరపడ్డాయి. తొందర అవసరమని కూడా తాము భావించలేదని అ వర్గాలు తెలిపాయి

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా కన్ను ఇలా [illegible] సింద [illegible] కర్యు ఎత్తివేయడానికి పట్టికి, టపాలా షాపులు, యిత పంథాలు ఎలిచేస్తున్నాయి ప్రధాన వీధుల్లో టాంకులు యింకా కనిపిస్తున్నాయి టెలిగ్రాఫ్, టెలిఫోన్ భవనాలను సైన్యాలు ఆక్రమించుకుని ఉన్నాయి టెలిగ్రాఫ్ భవనంలోకి వెళ్ళే ప్రతి వ్యక్తినీ తనిఖీ చేస్తున్నారు ఢాకానుండి ఎడిటో జున్ లిస్టులు ఎంపే వార్తలు అచ్చితంగా సెన్సార్ చేయబడుతున్నాయి

యునైటెడ్ బ్యాంక్ వర్కర్స్ కార్యవర్గ కార్యదర్శి, కేంద్ర కమిటీ కార్యదర్శి అయిన ఎ టక్‌తోసహా అనేకమంది రాజకీయ నాయకులకు ఏమయిందోఏమీ తెలియదు విముక్తి పోరాటం సాగించిన ముక్తి వాహినిలో అయిన గొప్పయోధుడు, స్వాతంత్ర్య అనంతరం బంగ్లా సాయుధ దళాలకు ముక్తి వాహిని ప్రధాన కేంద్రమయింది అని ప్రావ్దా పేర్కొంది

పాక్‌తో సంబంధాలు

ఉపఖండంలోని నూతన వాస్తవికతల దృష్ట్యా బంగ్లాదేశ్ పాకిస్తాన్‌ల సమిహిత ఆర్థిక సంబంధాలు అవశ్యకతకు ఎంతైనా ఉందని ఢాకానుండి పెలువడే ఆంగ్ల పత్రిక ఇస్తేఫాక్ పేర్కొన్నారు.

బంగ్లాదేశ్ ప్రైవేటు యాజమాన్యానగల సత్రిక ఇదొక్కటే గత వారమే ఈ పత్రికను యజమానికి అప్పగించింది

10 కోట్ల డాలర్ల సాయం

బంగ్లాదేశ్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుండి 10 కోట్ల డాలరు సాయం రానున్నదని బంగ్లా రేడియో నిన్న తెలిపింది. ఈ విషయమైపై చేసేనలవాసింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చలు జరుగుతున్నాయి

జాతీయ ప్రాధాన్యతగల అంశాలను బంగ్లామంత్రివర్గం నిన్న అధ్యక్ష, ఉపాధ్యక్షుల సమక్షంలో రెండుగంటలసేపు చర్చించింది

మంత్రులకు "సెక్రటరీ"

మంత్రి, స్టేట్ మంత్రి, డిప్యూటీ మంత్రి లేదా అస్థాయి వారిని ఇకనుంచి సెక్రెటరీ (సచివ్) అని పిలవడతారని బంగ్లా ప్రభుత్వ ఎకటన తెలిపింది

మార్షల్ లా కోర్టులు

ఇద్దరు నిష్ణాత అధ్యక్షత నాయకత్వాన రెండు ప్రత్యేక మార్షల్ లా కోర్టులను బంగ్లా ప్రభుత్వం నిన్న ఏర్పాటు చేసింది పాలనా వికేంద్రీకరణపై మరొక ఉత్తర్వు రానుంది

గ్రామీణాభివృద్ధికి మంత్రిత్వస్థాయి కమిటీలు

ముఖ్యమంతులకు జగజీవన్‌రామ్ లేఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 29

నూతన ఆర్థిక కార్యక్రమంలోని గ్రామీణాభివృద్ధి ఎథకాల అమలును త్వరితం చేసేందుకు అన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘాలు ఏర్పడాలని కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రాం కోరారు

ముఖ్యమంత్రులకు ఆయనలేఖలు రాశారు యా ఉన్నత స్థాయి కమిటీలు సమన్వయ యంత్రాంగంగా ఎనిచేస్తాయి ఈ ఎథకాల అమలులో సమగ్ర దృక్పథం ఉండేందుకు దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు

గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రధానంగా భూసంస్కరణలు, మిగుల భూముల సత్వరపంపకం, భూమి రికార్డులు రూపొందించడం, కార్మికులకుఇళ్ళస్థలాల సౌకర్యం గ్రామీణ రుణ విముక్తి సమస్యలపట్ల ముఖ్యమంత్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు బ్యాంకు

న్యూఢిల్లీ ఆగస్టు 29

రు 10 లక్షల పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు పేదలకు పైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి చెప్పారు

అ రాష్ట్రీయ మహిళా సంవత్సరజాతీయ కమిటీ సమావేశం అమె నిన్న మీడియాతో మాట్లాడుతూ ఇటీవలనే రాష్ట్రంలో తెలిసిన 5 సూపర్ బజారీలను మహిళలే నిర్వహిస్తున్నారు అనేక చోట్ల పోలీసు వారే నడిపిస్తున్నారని చెప్పారు

ఏ మహిళకు రుణాలిచ్చేటపుడు సెక్యూరిటీపై నిబంధనలను బ్యాంకులు సడలించాలని కోరారు

రైళ్ళ పునరుద్ధరణ

విశాఖపట్నం, ఆగస్టు 29

వాల్టేర్-రాయపూర్ సెక్షన్‌లో మూడు రోజుల్లో నిన్నటినుండి రైళ్ళు రాకపోకలు జరుగుతున్నాయని రైల్వే అధికారులు తెలియజేశారు

వర్షాలవల్ల ఆగస్టు 26 నుండి రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగిన విషయం పాఠకులెరిగినదే

అర్జంటైనా నూతన సైన్యాధిపతిగా విడెలా

బ్యూనస్‌ఎయర్స్ ఆగస్టు 29

అర్జంటైనా రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు నూతన సైనికాధిపతిగా జనరల్ జార్జి విడెలాను అధ్యక్షులు శ్రీమతి పెరాన్ నియమించారు

గతంలో సి కమాండర్ అల్వారో సహచరులపైన తొలగింపుకై డిమాండ్ చేస్తున్న తిరుగుబాటు సైనికాధికార్లను నూతన చర్య తాత్కాలికంగా నగ్నపర్చి ఎరచిందని ఎ పి విలేకరి కథనం

మొన్నటి రోజంతా మంత్రులూ, కార్మిక నాయకులు, సెనెటు, ఛాంబరీ సభ్యులూ, రాష్ట్ర గవర్నర్లతో అధ్యక్షులు మేరియా ఎస్టేలా పెరాన్ సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు సమాలా ప్లేన్‌ను తొలగించకపోతే తామే తిరుగుబాటు చేసి తొలగిస్తామని కొందరు పైనికాధికారులు మొన్న అల్టిమేటమ్ కూడ ఇచ్చారు

అత్యవసరపరిస్థితి అధికారాలను దుర్వినియోగపరిచేవారిపై కఠినచర్యలు

రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

అత్యవసర పరిస్థితిద్వారా సంక్రమించిన అధికారాలను దుర్వినియోగపరచి అధికారులపై వెంటనే ప్రత్యేక శిక్షణా చర్యలు తీసుకొని వ్యాపార స్తులు వాణిజ్యవేత్తలు ఎన్నులు చెలించేవారు వారిక్రమికి పెత్తలలోనహా వల్పానికి కట్టుబడివుండే పౌరుల ప్రయోజనాలను కాపాడవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రప్రభుత్వాలకు నేడు విజ్ఞప్తిచేశారు

రాష్ట్రాల ప్రధానకార్యదర్శుల సభను ప్రారంభిస్తూ పైవిధమైన చర్యలు కొనసాగించే ఉద్యోగులపట్ల విషూ కలిగి వ్యవహరించవలసిందిగా అమె ప్రధానకార్యదర్శులకు విజ్ఞప్తి చేశారు గత మూడు సంవత్సరాలలో ఇటువంటి సభ రెండవ సారి జరుగుతుంది

బొంబాయిలో అటువంటి మోసపు పనులు జరుగుతున్నట్లు తెలిసిందనీ, కొందరు మోసగాళ్ళు [illegible] పోలీసులకు రెవిన్యూ శాఖకు చెందిన అధికారులమని చెప్పి, గౌరవనీయులైన ప్రజలను వేధించుకు తింటున్నారనీ చెప్పారు

అటువంటి మోసపు చర్యలు ఏరంగంలో జరిగినప్పటికీ అట్టి చర్యలు అంపే వారిపై శీఘ్రమైన చర్యలు తీసుకోవాలనీ ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొనే వారు రైతులైనా, పారిశ్రామిక వేత్తలైనా, వివిధ వృత్తులకు, రవాణా కార్యకలాపాలు నిర్వహించే వారైనా వారినిసమస్యలను ప్రభుత్వం అవగాహన చేసుకొని, వాటికి నిర్మాణాత్మకమైన పరిష్కారమార్గాలు తెలుసుకోవడం ప్రభుత్వ విధానంగా వుండాలని అమె చెప్పారు

అత్యవసరం పరిస్థితి ద్వారా కలిగిన ప్రయోజనంపై ప్రధాన కార్యదర్శులు చిత్తశుద్ధితో అంచనావేయవలసిందిగా కోరుతూ క్రమశిక్షణలో మంచి అభివృద్ధిపున్నట్లు, అత్యవసర పరుకులు బాగా సరఫరా అవుతున్నట్లు, కొన్ని శక్తుల బాధ్యతరహిత ప్రవర్తనవల్ల అత్యవసర సర్వీసుల నిర్వహణ ఎచ్చిన్నం జరగడంలేదనీ, తమకు అందిన సమాచారం ద్వారా తెలియవచ్చినట్లు అమె చెప్పారు స్మగ్లర్లు, దొంగ నిలవదారులు, అధికారాలు పేక్షపరులపై కఠిన చర్యలు తీసుకున్నందువల్ల ఎత్తులకు కలిగాయనీ, చిల్లర ధరలు కూడా తగ్గాయనీ అమె తెలియ జేశారు

కీలక స్థానాలు ఆక్రమించిన ప్రధాన కార్యదర్శులు పైన తెలిపిన ప్రయోజనాలన్నిటినీ ఎట్టిపరిస్థితిలో చేస్తూ, 20 అంశాల

(మిగతా 2 వ పేజీలో)

రాష్ట్రంలో వెట్టిచాకిరీ రద్దుచేస్తూ ఆర్డినెన్సు

— గవర్నర్ చే జారీ

హైదరాబాదు, ఆగస్టు 29

ఆంధ్రప్రదేశ్‌లో కట్టు బానిస విధానంపై నిషేధం విధించబడింది ఈ నిషేధం యిప్పటినుండే అమలులోకి వస్తుంది పై నిషేధానికి అనుగుణంగా గవర్నరు ఒక ఆర్డినెన్సు ప్రకటించారు

ప్రభుత్వ మున్సిపల్ స్థలాల అనధికార ఆక్రమణను నిషేధిస్తూ యీ సమస్యపై కోర్టుల జోక్యానికి అవకాశం లేకుండా గవర్నరు మరొక ఆర్డినెన్సు జారీచేసినట్లు ముఖ్యమంత్రి శ్రీజె వెంగళరావు నేడిక్కడ పత్రికలవారికి చెప్పారు

మొదటి ఆర్డినెన్సు మేరకు వెట్టిచాకిరి వర్ధతిక్రింద నగదు రూపంలోకానీ, ధాన్యం లేక వస్తు రూపంలోకానీ చెల్లించినదానిని తిరిగి వసూలు చేసుకోడానికి వీల్లేదు ఆ విషయంపై కోర్టులకు వెళ్ళడాన్ని నిషేధించారు

బాకీ తీసుకున్న వ్యక్తికానీ అతని కుటుంబసభ్యులుకానీ తీసుకున్న మొత్తానికి బదులుగా సేవలేక పని చేయవలసిన అవసరమేమీ లేదు

వెట్టిచాకిరి క్రింద బాకీదారుడు బాకీ అసాంతికి చేయవలసిన పనిలేక సేవ అన్నీ కూడా ఆర్డినెన్సు జారీ అయిన రోజునుంచి రద్దయి పోతాయి

వెట్టిచాకిరీ పద్ధతికింద జైలు శిక్షనుభవిస్తున్నవారిని ఈ ఆర్డినెన్సు మూలంగా విడుదలచేయడం జరుగుతుంది

రెండవ ఆర్డినెన్సును ప్రస్తావిస్తూ పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన గుడిసె వాసులకు [illegible] జరుగుతుందని ముఖ్యమంత్రి [illegible] వారు అయితేవారు తమ నివేశన స్థలాలను అమ్ముకోరాదన్న షరతు పై వారికి పట్టా లిస్తారు

ఆక్రమణ సమస్యలను పరిశీలించడానికి మంత్రులు పి నరసారెడ్డి పి సుబ్బారాయుడు, భట్టం శ్రీరామ్మూర్తి, టి. అంజయ్యలతో సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

సబ్ కమిటీ ప్రస్తుతం రాష్ట్ర రాజధాని లోని ఆ కమణలను సంబంధించిన కేసులను పరిశీలిస్తున్నదన్నారు

నెల్లూరు నుండి ప్రత్యేక బస్సు

హైదరాబాదులో సెప్టెంబరు 3, 4, 5 తేదీలలో జరుగనున్న రాష్ట్ర యువజనసమాఖ్య సభకు నెల్లూరునుండి ఒక ప్రత్యేక బస్సు 2 వ తేదీ సాయంత్రము 4 గంటలకు నెల్లూరుకమ్యూనిస్టుపార్టీ ఆఫీసునుండిబయలు దేరుతుందని నెల్లూరుజిల్లాయువజన సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ వెంకటయ్య ప్రకటించారు

జిల్లాలోని అన్ని యూనిట్ల నుండి హాజరయ్యే ప్రతినిధులు రు 10/- చెల్లించారు 1 వ తేదీలోగా కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుకు పంపించి సీటు రిజర్వు చేయించుకోవలసిందిగా అయిన కోరారు హాజరయ్యే ప్రతినిధులు 2 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకల్లా రైల్వే స్టేషన్ రోడులోవున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫీసుకు చేరుకోవాలని అయన విజ్ఞప్తి చేశారు.

బందరునుండి బస్సు

బందరు, ఆగస్టు 29

హైదరాబాదులో సెప్టెంబరు 3, 4, 5 తేదీలలో జరిగే రాష్ట్ర యువజన మహాసభకు బందరు తాలూకానుండి బస్సు అయిలు వేయబడుతుంది ప్రతినిధి రుసుముతో సహా రు 50 లు చెల్లించాలి మహాసభ అనంతరము నాగార్జునసాగర్, శ్రీశైలం యాత్ర జరగాయి బస్సు 2 వ తేదీ సాయంత్రం 7 గంటలకు పెడనలో బయలుదేరుతుంది.

కామరేడ్ పి నాగేశ్వరరావు 31 వ తేదీలోగా శ్రీ మోదుమూడి రామారావు, కార్యదర్శి, బందరు తాలూకా యువజన సమాఖ్య కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు అడ్వాన్సు ఎంపి సీటు రిజర్వుచేయించుకోవాలి

ఆఫీసు మార్పు

హైదరాబాదు, ఆగస్టు 29

ఈ నెల 24 వ తేదీన క్రెడిట్ అండ్ అకౌంట్స్ రైటర్ ఆఫీసునుముకరంజాహి రోడ్డులోని గాంధీ భవన్‌లోకి మార్చారు

ఆసియాలో సైనిక స్థావరాల రద్దు

అలీన దేశాలసభ డిమాండ్

లిమా ఆగస్టు 28

ఆసియాలోని అన్ని విధ సైనిక స్థావరాలను కమ్యూలించాలని పెయిరో కూటమి రద్దు చేయాలని అలీన దేశాల మహాసభ డిమాండ్ చేసింది.

దక్షిణ వియత్నాం శాంతియుత విప్లవ ప్రభుత్వ ప్రతినిధివర్గ నాయకురాలు మేడమ్ బిన్ పై మేరకు ప్రతిపాదించిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించినట్లు అలీన వర్గాల ద్వారా తెలియవచ్చిందని యునైటెడ్ కిత్తనం

మేడమ్ బిన్ ప్రతిపాదనను సమావేశం కొద్దిగా మార్చిందని, ప్రతిపాదనలోని అమెరికా సామ్రాజ్యవాదుల సైనిక స్థావరాల స్థానే సామ్రాజ్యవాదుల సైనిక స్థావరాలు అన్న పదాన్ని చేర్చారు

బాంబు ప్రేలుడు

అలీన మహాసభ జరుగుతున్న ప్రాంతం వద్ద బిన్న బాంబు ప్రేలుడు సంభవించిందని డి పి ఎ విలేకరి తెలిపారు ప్రేలుడు వల్ల ఎలాటి నష్టమూ జరగలేదు

హిందూమహాసముద్రంలో స్థావరాల సమస్య

హిందూమహాసముద్రంలో స్థావరాలు నిర్మిస్తున్న దేశాలు రేవు పొరకర్యాలను విస్తరించాలని తీర్మానించి తదితర దేశాలు ఏలవేసే ప్రత్యేక తీర్మానానికై యత్నం జరుగుతోంది

రాజమండ్రిలో నిలువెత్త నీరు

తుంభవృష్టి మూలంగా ప్రజలకు ఇక్కట్లు

రాజమండ్రి ఆగస్టు 29

నేటి ఉదయం మూడుగంటలసేపు కురిసిన కుంభవృష్టివల్ల రాజమండ్రిలోని అనేక ప్రాంతాల్లో నాలుగైదు అడుగుల లోతు నీరు నిల్చింది

ఇన్నీస్‌పేట సాగిలి చెరువు కొటిపల్లి బస్టాండు వీరేశలింగం డిగ్రీ కాలేజ్ జూనియర్ కాలేజ్, హైస్కూల్ ప్రాంతాల్లో నాలుగడుగుల లోతు నీరు నిల్చింది అనేక ఇళ్లల్లోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు పిల్లా జెల్లా భయభ్రాంతులయ్యారు

సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో కొన్ని రికార్డులు నీట మునిగిపోయాయి

ఎట్టణమంతా ఎటుచూసినా జలమయంగానే కనిపిస్తున్నది 900 పిమింటి బస్తాలు నీట కడిసిపోయాయి

వీరేశలింగం కాలేజ్ రైల్వే కమిస్రీ హాలు నీట మునిగాయి అ కాలేజ్ కమిటీ కార్యదర్శి శ్రీ పేడూరి సత్యనారాయణ విశాలాంధ్ర విలేకరితో మాట్లాడుతూ దాదాపు రు 50 వేల నష్టం వుంటుందని తెలిపారు.

(ప వీ)

విశాలాంధ్ర

1975 ఆగస్టు 30 శనివారం

అధికారభాషగా తెలుగు అమలు జరుగుతున్న తీరు

పంచాయితీ సమితులు, మునిసిపల్ స్థాయిలలో వ్యవహారాలు, ఉత్తర ప్రత్యుత్తరాలు విధిగా తెలుగులోనే జరగాలని తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. రాజధాని నగరమైన హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మినహాయిస్తే స్థానిక స్వపరిపాలనా సంస్థలకు సంబంధించి ఈ ఉత్తర్వులో అధికార భాషగా తెలుగు వాడకం యితోధికంగా పెంపొందడానికి మార్గం సుగమం చేస్తుంది

ప్రజల భాషలో పరిపాలన, ప్రభుత్వ వ్యవహారాలు సాగాలనేది జాతీయోద్యమ కాలంనాటి నుండీ విస్తృతంగా అంగీకరింపబడిన లక్ష్యాలలో ముఖ్యమైనది. ఈ భావన కనుగుణ్యంగానే 1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు జరిగింది. తదాదిగా వివిధ రాష్ట్రాలలో పరిపాలనా వ్యవహారాల్లో ఆయాప్రాంతీయభాషలకు సముచిత స్థానం కల్పింప చేసేందుకు శాసనపరమైన, పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకోబడుతున్నవి.

మన రాష్ట్రానికి సంబంధించి 1956 లోనే సమగ్ర తెలుగు రాష్ట్రం ఏర్పడినా, అధికారభాషగా తెలుగును ప్రకటిస్తూ పదేండ్లకు - 1966లో కాని చట్టం ఆమోదింపబడలేదు. కొన్ని నిర్ణీత శాఖల్లో పరిమితంగా ప్రాయోగిక దశగా క్రింది స్థాయిల్లో అమలుజరిపిన ఐదారేండ్లకు గాని తాలూకాస్థాయికి దాన్ని విస్తరించలేదు. ఈఏడాది ఏప్రిల్‌లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా జిల్లాస్థాయిలో అధికార భాషగా తెలుగు వినియోగం ప్రారంభం కానున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

అధికార భాషగా తెలుగు అమలుజరుగుతున్న తీరు తెన్నులపై పరిశీలించి, దాన్ని త్వరితపరచేందుకు తగిన చర్యలకై సిఫారసులు చేయడానికి సమీక్షా సంఘం నియమింపబడింది. ఈ సంఘంవారు ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ భాషలు అధికార భాషగా అమలుజరుగుతున్న క్రమంపై ఆ రాష్ట్రాల్లో పర్యటించారు. రాష్ట్రంలో కూడా వివిధ జిల్లాలలో పర్యటించి ఆయా స్థాయిల్లో అధికార భాషాచట్టం అమల్లో ఎదురవుతున్న యిబ్బందులను పరిశీలించింది తాత్కాలిక నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య వెల్లడించారు.

సాంకేతిక, పరిపాలనా, పారిభాషిక పదాలు రూపొందించడంలోనూ, తెలుగు టైపురైటర్లు, సుశిక్షితులైన టైపిస్టులకొరత లాంటి ప్రతిబంధకాలు సహజంగానే ఎదురవుతాయి. ఈ యిబ్బంది న్యాయపరిపాలనా రంగంలో మరీ కొట్టొచ్చినట్లు కన్పడుతుంది. కేరళలాంటి రాష్ట్రాల్లో క్రింది కోర్టులలోనూ, కొన్ని రంగాలలో రాష్ట్ర స్థాయిలోనూ ఆయా భాషలను వాడటంలో సాధించిన పురోగతిపట్ల మన సమీక్షాసంఘం సంతృప్తి వ్యక్తంచేసింది.

మన రాష్ట్రంలోకూడా అధికార భాషగా తెలుగు వాడడం కనీసం జిల్లాస్థాయి, న్యాయస్థానాలలోనూ, యితర విషయాల్లోనూ యింకా అధికంగా జరగడానికి అవసరమైన చర్యలను సత్వరమే తీసుకోవడం అవసరం. వివిధ చట్టాలకు ప్రామాణికమైన తెలుగు అనుకరణలను పూర్తి చేసినప్పుడే యిది సాధ్యం కాగలదు. రాజ్యాంగానికి తెలుగు అనువాదం కొద్ది నెలల్లోనే పూర్తి కానున్నట్లు యిటీవల కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రిణి డా॥ సరోజినీ మహిషి ప్రకటించారు. అలాగే రాష్ట్ర శాసనసభలలో ముసాయిదా చట్టాలను ఆయా భాషల్లోనే ముందుగా రూపొందించి వాటికి ఇంగ్లీషు అనువాదాలు తయారు చేసే పద్ధతిని చేబట్టాలన్న ఆమె సూచనకూడా పరిశీలింపదగ్గదే. అధికార భాషా సమీక్షా సంఘం నివేదిక అందిన తర్వాత పరిశీలించి, ఈ దిశలో ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోగలదని ఆశిస్తున్నాం.

అత్యవసర పరిస్థితి ఆర్థిక కార్యక్రమానికి తోడ్పాటు

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి చర్చల్లో ఏకాభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 29

అత్యవసర పరిస్థితి ప్రకటనకు ఆర్థిక కార్యక్రమానికి పూర్తి తోడ్పాటు ప్రకటించిన కేంద్ర కార్యవర్గ వైఖరిని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి నిన్న ధృవీకరించింది

ఈ సమాచారాన్ని కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మొహిత్‌సేన్ పత్రికల వారికి చెప్పారు

కేంద్ర కార్యవర్గం తరపున ప్రధాన కార్యదర్శి శ్రీ సి రాజేశ్వరరావు ప్రతిపాదించిన రాజకీయ నివేదికను, రాజకీయ తీర్మానాన్ని మూడు రోజుల చర్చల అనంతరం జాతీయ సమితి ఏకగ్రీవంగా ఆమోదించిందనీ యీ రెండు పత్రాలకు ఎలాంటి సవరణలు ప్రతిపాదింపబడలేదని మొహిత్‌సేన్ చెప్పారు

అత్యవసర పరిస్థితిపట్ల వ్యవసాయ కార్మికులు, విద్యార్థులవంటి వర్గాల నుండి ఎంతో ఉత్సాహం వెల్లడి అయిందని ఎలుపురుసభ్యులు చర్చించిందర్భంగా చెప్పారని శ్రీ మొహిత్‌సేన్ అన్నారు

దాదాపు అన్ని రాష్ట్రాలలోనూ వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు హెచ్చింపబడినాయని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంత పేదలకు ఇండ్ల స్థలాలు కల్పించే ప్రధాన్య కార్యక్రమాలకో పురోగతి సాధించారని శ్రీ మొహిత్‌సేన్ అన్నారు.

తమ విధ్యను కొనసాగించడానికి, తమ భవిష్యత్తును తీర్చిదిద్దడానికి అవకాశం కల్పించినందువల్లనూ అదికాక విద్యార్థులు అత్యవసర పరిస్థితిని అర్థం చేసుకోవడానికి సమితిలోని అనేకమంది సభ్యులు చెప్పారని మొహిత్ చెప్పారు

జాతీయసమితి మహిళా సమస్యలపై ఒక పత్రాన్ని ఆమోదించిందనీ బోర్డు గర్ల్‌లోని రాజకీయ పరిస్థితినిబట్టించిందని ఆయన చెప్పారు.

సాధారణ క్రమాన్ని వెనక్కు మళ్ళించకుండా చేయడం అనివార్యమేనని అన్నారు

సామాన్యతా సాధనను వెనక్కు మళ్ళించకుండా వుండేందుకు చేపే ప్రయత్నాల అభివృద్ధికి జరిగే పోరాటాలతోనూ, నయావలసవాదం, తృతీయ ప్రపంచంలోని పానిస్టులు, నయా ఫాసిస్టు శక్తులు అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలతోనూ విడదీయరానివిధంగా ముడిపడి వున్నవని రమేష్‌చంద్ర అన్నారు

పానిజం, అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా దేశంలో ప్రస్తుతం జరుగుతున్న పోరాటం ప్రపంచ వ్యాపిత పోరాటంలో ప్రత్యేక ప్రాముఖ్యత వున్న పోరాటం అని ఆయన స్పష్టం చేశారు

బడుగుదేశాల భారం తగ్గించేందుకు లిమా సభ నిర్ణయం

లిమా, ఆగస్టు 28

తమ ముడి పదార్థాలు, సరుకులకు మంచిధర పొందుతున్న దేశాలు, బడుగు దేశాలకు, వినాశకమైన దగుమతి కలుపు కట్టే దేశాలకు ఈ భారాన్ని కొంత తగ్గించాలని ఆలీన దేశాల విదేశాంగ మంత్రుల సభ ఏకాభిప్రాయానికి వచ్చింది

పరస్పర సహకారానికి ఐదు ప్రత్యేక నిధులు ఏర్పరిచారు. వీటిలో "సంపీభావ నిధి" "నిల్వ నిధి" ముఖ్యమైనవి. ఈ ప్రతిపాదనలు పేద దేశాలకు ఎంతో తోడ్పడతాయని భావిస్తున్నారు

ఇండోచైనా వున్న పరిస్థితికి మరొక నిధి ఏర్పరిచారు.

యురప్ భద్రతా సభ

యురప్ భద్రతా సహకారంపై హెల్సింకీలో జరిగిన రాజధాని సభను హర్షిస్తూ కార్యనిర్వాహక సమితి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానాన్ని ప్రపంచ శాంతి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేష్ చంద్ర వివరించారు. మానవజాతి ముందు వున్న ప్రధాన కర్తవ్యం సామరస్య

బంగ్లాదేశ్ ప్రయాణీకులకు వీసాలు

కలకత్తా, ఆగస్టు 28

బంగ్లాదేశ్ వెళ్ళేవారికి, వారి అవసరాన్ని పరిశీలనలోకి తీసుకుని, సరిహద్దుగా కలకత్తాలోని బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషన్ నేటి నుండి వీసాలు యివ్వడం ప్రారంభించింది. బంగ్లాదేశ్‌లో జరిగిన తిరుగుబాటు కారణంగా ఆగస్టు 16 వ తేదీను డి వీసాలు జారీచేయడం నిలిపివేయబడింది.

జర్నలిస్టులకు, ప్రెస్ ఫొటోగ్రాఫర్లకు టి వి మెన్‌కు తిరిగి ఉద్యోగులు జారీచేసే వరకు, వీసాలు జారీచెయ్యరాదని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది

పౌరసత్వం పునరుద్ధరణ

ముజిబ్ ప్రభుత్వం పౌరసత్వం రద్దు చేసిన 9 మందికి కొత్తప్రభుత్వం తిరిగి పౌరసత్వాన్ని, పాస్‌పోర్టులు యిచ్చినట్లు రేడియో బంగ్లాదేశ్ తెలిపింది

ముజిబ్ ప్రభుత్వం వారి పౌరసత్వాన్ని రద్దు చేసినందువల్ల వారు లండన్, న్యూయార్కులో నివసిస్తున్నారు బంగ్లా దేశంలో ఒకేపార్టీ పరిపాలన నెలకొల్పినందుకు నిరసనగా వారు లండన్‌లోని బంగ్లాదేశ్ హైకమిషన్ యెదుట నల్లజెండాలు ప్రదర్శించి నినాదాలు ఇచ్చినందుకు వారి పౌరసత్వాన్ని, పాస్ పోర్టులను రద్దు చేసింది.

తిరిగి ఉద్యోగాలు

ముజిబ్ ప్రభుత్వం తొలగించిన, పదవీచ్యుతులైన ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాలలో నియమిస్తూ ఖొందకర్ ముస్తాక్ అహమ్మద్ నిన్నరాత్రి ఒక ఉత్తర్వు జారీ చేశారు.

ఇజ్రాయిల్‌లో కిసింగర్ సుదీర్ఘ చర్చలు

జెరూసలెం, ఆగస్టు 28

సినాయ్ ఒప్పందంపై అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ నేడు ఇజ్రాయిల్ నాయకులతో సుదీర్ఘ చర్చలు జరిపారు.

ఇజ్రాయిల్ మాజీ ప్రధాని గోల్డామీర్‌తో సంప్రదించిన తర్వాత కిసింగర్ ఇజ్రాయిల్ నాయకులను కలుసుకొని అరు గంటలపాటు చర్చించారు

ఇజ్రాయిలీ నాయకులతో చర్చలనంతరం ఈజిప్ట్ అధ్యక్షులు సాదాత్‌తో మాట్లాడేందుకు కిసింగర్ తిరిగి అలెగ్జాండ్రియా వెళ్ళారు

పరిస్థితిపై కిసింగర్ యీ రోజే రెండు ఎత్తుల తుది ఆమోదాన్ని పొందుతారు ఇజ్రాయిల్ దౌత్యవర్గాలన్నాయి అయితే ఒప్పందంపై సంతకాలు ఆదివారం లేక సోమవారం జరుగుతాయని భావిస్తున్నారు

ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలో ఫొటోల పద్ధతి

విజయవాడ, ఆగస్టు 28

ఎంపాయ్‌మెంటు ఎక్స్ఛేంజిలో తమ పేరు నమోదు చేసుకోదలచిన అభ్యర్థులు మూడేసి పాస్‌పోర్టుపైజల ఫొటోలు రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించినట్లు విజయవాడ ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజి అధికారి శ్రీ కె బాపిరెడ్డి నేడు యిక్కడ తెలిపారు.

1975 సెప్టెంబరు 1 నుండి యిది అమల్లోకి వస్తుంది

ఇప్పటికే ఎక్స్ఛేంజిలో పేరు నమోదు చేసుకున్నవారు ఫొటో కాపీలను పంపనే సమర్పించవలసియుండి ఉద్యోగాల ఖాళీలకు వారి పేర్లు పంపడం జరుగుతుందని తెలియజేశారు.

హైలీసెలాసీ అంత్యక్రియలు

అడిస్‌అబాబా ఆగస్టు 28

ఇథియోపియా మాజీ చక్రవర్తి హైలీ సెలాసీ అంత్యక్రియలు నిన్న మధ్యాహ్నం జరిగాయని ఎథియోపియా ప్రకటించింది

చర్చిలో ప్రార్థనలు అయిన తర్వాత అంత్యక్రియలు జరిగాయని [illegible] పేర్కొన్నారు

వాతావరణ కాలుష్య నిరోధక బోర్డు

ఎలూరుపట్టణం, ఆగస్టు 28

పెరిగిపోతున్న జాతావరణ కాలుష్య సమస్యలను అదుపులో పెట్టేందుకై 17 మంది సభ్యులతో జల వాయు కాలుష్య నిరోధక బోర్డును ఏర్పాటు చెయ్యాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

అదుపుసాలలో బోర్డు ఏర్పాటు చేయబడుతుందని 28 వ అఖిలభారత వాటర్ వర్క్స్ సూపరింటెండెంట్ల సమావేశాలలో రాష్ట్ర ఆరోగ్య శాఖ చీఫ్ ఇంజనీరు కృష్ణారావు మాట్లాడుతూ తెలిపారు పైతరగతులు నేడిక్కడ ప్రారంభమయ్యాయి

4 రోజులపాటు జరిగే యీ శిక్షణ తరగతులను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది

డొనేషన్లు తీసుకునే విద్యాసంస్థలపై చర్యలు: విద్యామంత్రికి విద్యార్థి ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 29

డొనేషన్లు తీసుకు విద్యాసంస్థల మేనేజిమెంట్లపై లక్షణమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎం.వి కృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు

కమ్యూనిస్టు లా నిసభ్యులు శ్రీ వంకా సత్యనారాయణ, ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు, ఎఫ్ఎస్ఓ కార్యదర్శులు శ్రీ రాజునరసింహారావు శ్రీ కె. నారాయణ, గుంటూరు విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి ఎం నాగేశ్వరరావులు మొన్న ప్రతినిధివర్గంగా వెళ్ళి విద్యామంత్రిని పై విధంగా కోరారు

గుంటూరు పట్టణంలోని జి.కె.సి కాలేజీ ప్రిన్సిపాల్, మేనేజిమెంటు ఇప్పటికే డొనేషన్లు డిమాండుచేస్తున్నారని, డొనేషన్ వద్దనికి వ్యతిరేకంగా పోరాడే అర్హులైన విద్యార్థులను చేర్చుకోడానికి వారు నిరాకరిస్తున్నారని ప్రతినిధివర్గం మంత్రికి తెలిపింది మార్కులు ఎక్కువ వచ్చినప్పటికీ వారికి సీట్లు నిరాకరించబడ్డాయని తెలిపారు

జి కె సి. కాలేజీకి ప్రభుత్వం గ్రాంట్లను కలిపివేయాలని, ప్రతిభ ప్రాతిపదికపై సీట్లు ఇచ్చేలా చూడాలని విద్యామంత్రిని కోరారు.

ఆ కాలేజీకి గ్రాంట్లు అపుతామని విద్యామంత్రి హామీ ఇచ్చారు.

ఆ కాలేజీలో ప్రతిభపై ప్రవేశాలు కల్పించేలా చూడవలసిందిగా అధ్యాపకుల వర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు ఆదేశాలిస్తామని కూడా ఆయన హామీ ఇచ్చారు.

నెల్లూరు స్పిన్నింగ్ మిల్స్ తెరిచేందుకు ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్ ఆగస్టు 29

నెల్లూరు కో,ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌ను లక్షణమే తెరవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ఈ మిల్‌కు మేనేజిమెంటు లాకౌట్ ప్రకటించింది నిరుద్యోగాన్ని నిరోధించేందుకు ప్రభుత్వం ప్రస్తుత ఉత్తర్వు చేసింది

కంపెనీని ఒక ఏడాది పాటు సహాయక కార్యక్రమం పరిశ్రమగా పరిగణిస్తాం, ఈ కాలంలో 1946 పారిశ్రామిక ఉపాధితగ్గం, 1947 పారిశ్రామిక వివాదాల చట్టం దీనికి వర్తింపజేయవని అధికార ప్రకటన తెలిపింది

స్వయం ఉపాధి పథకాలకు ఆర్థిక సాయం

బ్యాంకులకు విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 29

స్వయం ఉపాధి కల్పనా పథకాలకు బ్యాంకులు ఆర్థిక సాయం అందచేయాలని రాష్ట్ర లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనర్ శ్రీ కాశిమ్ నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

హిమాయత్‌నగర్‌లోని స్టేట్ బ్యాంకు ప్రాంతీయ వద్ద స్వయం ఉపాధి కల్పన పథకం కింద ఒక యువకునికి రిక్షాను వాహనం అందచేస్తూ ఆయన పైవిధంగా విజ్ఞప్తి చేశారు

స్టేట్ బ్యాంకు ఇప్పటికి లఘుపరిశ్రమలకు, స్వయం ఉపాధి పథకాలకు రు 8 88 కోటు ఆర్థికసాయం అందచేసిందని అంతకు మునుపు ప్రసంగించిన స్టేట్ బ్యాంకు రీజనల్ డైరెక్టర్ శ్రీ నరసింహన్ వెల్లడించాడు.

పోర్చుగీస్ ప్రజల యిక్కట్లు

పాట్నా, ఆగస్టు 28

పాట్నాలో వరదనీరు గత రాత్రినుండి తగ్గుముఖం పట్టింది అయినప్పటికీ నగరంలో నాల్గింట మూడు వంతుల ప్రాంతంలో గొంతులోతు నీరుంది

దాదాపు 6 లక్షల మంది ప్రజలు నగరంలో ఎక్కడివారక్కడ యిక్కట్లు పోయారు

రాష్ట్ర గవర్నరు శ్రీ భండారి ముఖ్యమంత్రి శ్రీ జగన్నాథమిశ్రా తమ నివాస గృహంలో యిరుక్కు పోయారు.

వారితో సంబంధాలు పెట్టుకోటానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి నగరంలో టెలిఫోన్ లైన్లు విచ్ఛిన్నమయ్యాయి

వేలాది కుటుంబాల ప్రజలు యింటి కప్పులమీద కాపురముంటున్నారు పాట్నా దక్షిణ, తూర్పు ప్రాంతాలలో వరదనీరు, అంటు రోగాల అప్పుడ్రి, పంటి కాలాలు, పార్శ్వపు కాలాలను చుట్టుముట్టాయి ఇలా వుండగా, త్రిదళాల పైనికులు నగరంలో సహాయ కార్యక్రమాలలో ముమ్మరంగా పాల్గొంటున్నారు.

మళ్ళీ వర్షాలు పడకుండా వుంటే సోమవారం నుండి సాధారణ పరిస్థితి పునరుద్ధరింపబడుతుంది

గత రాత్రి పెద్దఎత్తున వర్షం పడడంతో 40 నిముషాలు వరదనీటిలో నగరమంతా జలప్రళయానికి గురై ప్రజలు దిక్కులేని పరిస్థితిలో చిక్కుకుపోయారు

నీటి ఉధృతం నీట మునిగిన నేషన్ రోడ్డు గుండా రాజేంద్రనగర్ వెళ్ళిన పి టి ఐ విలేకరి వరదనీటి లోతు కారణంగా రాజేంద్రనగర్ రెండవ సర్కిల్‌కు వెళ్ళలేకపోయాడు.

35 వేలమందితో కమ్యూనిస్టుపార్టీ ప్రదర్శన

పోర్చుగల్ ప్రధానిని బలపరుస్తూ

లిస్బన్, ఆగస్టు 27

పోర్చుగల్‌లో డ్యూటీలలో లేని యూనిఫారం ధరించిన పైనికులు, నావికులు, వేలాది కార్మికులు ప్రధాన మంత్రి వాస్కో గాంకాల్వెస్‌ను బలపరుస్తూ విప్లవ సంఘటన వాయువ్యాన లిస్బన్ నగర వీధుల్లో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు

"ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటన", "ఐక్యతా సమయం"అన్న బ్యానర్లు ధరించి సాయంత్రం గం 6.30 లకు కెయస్ డిసోజ్రా రైలు రోడ్డు సేషన్ వద్ద బెలేమ్ నుండి అధ్యక్షభవనంవైపు ప్రదర్శన వెళ్ళింది

ప్రదర్శనలో విదేశాలనుండి జర్మనీ, స్పెయిన్, ఇటలీ, డెన్మార్కునుండి వచ్చిన వామపక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతకుముందే, అధ్యక్షభవనం రక్షణకు మరపిరంగులు పెట్టారు 1974 లో విప్లవం ఎలయవంతం అయినతర్వాత, అధ్యక్షభవనానికి మరపిరంగులతో రక్షణ ఏర్పాటుచెయ్యడం యిదే ప్రథమం

ప్రభుత్వాన్ని పాయధిబలాల సాయంతో కూల్చివేస్తామని హెచ్చరించే సంకేతాలు కనిపిస్తున్నాయంటూ సోషలిస్టుపార్టీ ఆరోపించింది

లిస్బన్ ప్రాంతంలోను, దక్షిణాన మరికొన్ని ప్రాంతాలలోను పైనికులు సన్నాహాలు జరుగుతున్నాయంటూసోషలిస్టులు చేసిన ఒక ప్రకటనలో ఆరోపించారు.

గాంకాల్వస్ ప్రసంగం

గత సంవత్సరం పోర్చుగల్‌లో విప్లవం జరిగినప్పటికుండి ఒక విధమైన సంక్షోభం కొనసాగుతోందనీ, విప్లవంద్వారా సాధించిన సోషలిస్టు విజయాల పరిరక్షణకు ప్రజలందరూ ఐక్యం కావాలనీ ప్రధానమంత్రి జనరల్ వాస్కోగాంకాల్వస్ ప్రదర్శకుల నుద్దేశించి విజ్ఞప్తి చేశారు

"మనం యిప్పుడు అత్యంత తీవ్ర పరిస్థితుల్లో వున్నాం" అని ఆయన అన్నారు.

సుమారు రెండుగంటలపాటు జరిగిన ఆ ప్రదర్శనలో 35 వేల మంది పాల్గొన్నారు

పేదలకు ఉచిత నివేశన స్థలాలు

కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 28

స్వంత ఇళ్ళు, నివేశన స్థలాలులేని, భూములు లేని కార్మికులందరికీ ఉచితంగా నివేశనస్థలాలుయివ్వాలని ప్రభుత్వంవాంఛిస్తున్నట్లు గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య నేడిక్కడ చెప్పారు.

ఆ పథకం క్రింద గ్రామీణ ప్రాంతాలలో భూములులేని కార్మికులకు నివేశన స్థలాలు యివ్వడానికి ఇంతవరకు 3,17,645 నివేశన స్థలాలను అభివృద్ధిపరిచడం జరిగిందని తన మంత్రిత్వశాఖకు అనుబంధించబడిన పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీలో రఘురామయ్య చెప్పారు.

అన్ని రాష్ట్రాలలోను యింతవరకు 2,42 406 నివేశన స్థలాలను భూములు లేని కార్మికులకు కేటాయించడం జరిగిందని తెలిపారు

అయితే, ఆర్థిక యిబ్బందుల కారణంగా ఆ విధంగా కేటాయించిన నివేశన స్థలాలలో యిళ్ళ నిర్మాణానికి ఆర్థిక సహాయం మంజూరుకు ఆ పథకంలో అవకాశం కల్పించలేదని అన్నారు.

ఆ విధంగా నివేశన స్థలాలు కేటాయించబడినవారు, స్వంత శ్రమతో, రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో యిళ్ళు నిర్మించుకోవచ్చునని అన్నారు

పేదల కొరకు యిళ్ళ నిర్మాణం రాష్ట్రీయ గృహ నిర్మాణ బోర్డులకు అప్పగించబడిందనీ, గత రెండు సంవత్సరాల్లో రాజస్థాన్‌లో 901 యూనిట్లు మంజూరు చెయ్యగా, 848 పూర్తిగా నిర్మించబడ్డాయని ఆయన తెలిపారు

జాతీయ రాజధాని ప్రాంత పథకం

జాతీయ రాజధాని ప్రాంత పథకాన్ని విజయవంతం చేసేందుకై ప్రజలు హర్యానా, రాజస్థాన్ ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ప్రభుత్వాల సహకారం అవసరమని శ్రీ రఘురామయ్య చెప్పారు

ఢిల్లీలో వున్న 9 వేల పారిశ్రామిక యూనిట్లను, సరిహద్దురాష్ట్రాలలోవున్నదగ్గర పట్టణాలకు తరలించడం, ఆ విధంగా ఢిల్లీలో యిళ్ళకొంత తగ్గించి వీరు, విద్యుచ్ఛక్తి పరిమాణం పరిపరా అయ్యేట్టు చూడడం, రాజధానిలో రాద్యమైంతవరకు నివీరు కాలుష్యాన్ని తగ్గించడం ఆ పథకం ఉద్దేశమని ఆయన చెప్పారు

జాతీయ రాజధాని ప్రాంత పథకంపై ఎంపాలు హర్యానా ఢిల్లీ జాతీయ మంత్రి విజ్ఞప్తి చేశారు

పరిశ్రమల పూర్తి ఉత్పత్తి శక్తి వినియోగం ఆవశ్యకత

ఎడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీలో కేంద్ర మంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు ఆగస్టు 28

పరిశ్రమలను ఎక్కడగా నిర్వహించడం ద్వారా, వాటి పూర్తి ఉత్పత్తి శక్తిని వినియోగంలోకి తీసుకురావలసిందిగా కేంద్ర విద్యుచ్ఛక్తిశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ వివిధ పరిశ్రమల మేనేజిమెంట్లకు విజ్ఞప్తి చేశారు

ఇక్కడి భారత అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కళాశాలలో మేనేజిమెంటు నిర్వహణపై ఎనిమిదవ విభాగంలో ప్రసంగిస్తూ పై విధంగా విజ్ఞప్తి చేశారు దేశంలోని పరిశ్రమల, ప్యాకరీలనిర్వహణను అభివృద్ధి పరచేందుకు ఏర్పాటు చెయ్యబడిన ఈ తరగతులకు ప్రభుత్వ ప్రైవేటుగా, రాష్ట్ర ప్రభుత్వాల ఆఫీసర్లు ఉద్యోగులు 32 మంది హాజరయ్యారు 12 రోజుల పాటు జరిగే యీ శిక్షణ తరగతులను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది

ఇటీవలి వరకు వివిధ పరిశ్రమలలో ప్రత్యేకించి, విద్యుత్ కేంద్రాలలో 40 శాతం ఉత్పత్తి శక్తిని మాత్రమే వినియోగించుకోవడం జరుగుతూ వచ్చిందనీ, ఉత్పత్తి శక్తిని యిక్కడగా వినియోగించుకుని మంచి లాభాలు ఆర్జించేందుకు తరగతులను వినియోగించుకోవాలనీ ఆయన విజ్ఞప్తిచేశారు

అన్ని రంగాలలోను జాతీయ,ప్రాంతీయ యూనిట్, నిర్వహణ స్థాయిలో నిర్వహణను, మేనేజిమెంటును అభివృద్ధిపరిచే పైభారి యీ విధానం లక్ష్యంగా వుండాలని ఆయన ఎత్తిచూపారు

ఒప్పందానికి సాదత్ సంసిద్ధత

అలెగ్జాండ్రియా ఆగస్టు 29

తాత్కాలిక ఒప్పందంపై సంతకం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఆదివారం లేదా సోమవారం సంతకాలు జరిగే అవకాశం ఎంతో వుందనీ ఈజిప్టు అధ్యక్షులు సాదత్ చెప్పారు

ఒప్పందం గురించి మాకు సంబంధించినంతవరకు తటపటాయింపు లేనేలేదన్నారు

సూయజ్ గుండా ఇజ్రాయిల్ నౌకలు

తాత్కాలిక ఒప్పందం జరిగే ముందు ఇజ్రాయిల్ పరుకుల నౌకలు ఈజిప్టు సూయజ్ కాల్వగుండా ప్రయాణించే వచ్చునని గతరాత్రి ఇజ్రాయిల్ రేడియో ప్రకటించింది

భారత ప్రజలకు సంపీభావంగా ఇరాక్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన

న్యూఢిల్లీ ఆగస్టు 28

భారత ప్రజల ప్రస్తుత పోరాటానికి సంపీభావంగా ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లో ఆగస్టు 2 వ తేదీన 50 వేల మంది బ్రహ్మాండమైన ప్రదర్శన చేశారు

ఇరాక్ అఖిలపక్ష సంఘటన ఆధ్వర్యాన ఈ ప్రదర్శన జరిగింది స్నేహ భారత దేశం, దాని ప్రజలు జరిపే దీటైన పోరాటానికి సంపీభావంగా ఈ ప్రదర్శన జరిగిందని ఇక్కడి కనీదిన అధికారవార్తలు తెలుపుతున్నాయి

భారత్ కార్యనిర్వాహకవర్గంపై దురాక్రమణకు వ్యతిరేకంగా భారత ప్రజలు వారి ప్రజాతంత్ర ప్రభుత్వం, ప్రగతిశీలశక్తులకు ప్రదర్శకులు తమ తోడ్పాటును ప్రకటించారు

ఎ బి సి ఎ ప్రధాన కార్యదర్శి శ్రీమతి పూర్ణ ముఖోపాధ్యాయ బాగ్దాద్ వెళ్ళి కంకర్యంగా జరిగిన యీ ప్రదర్శనలో బాత్ సోషలిస్టుపార్టీ నాయకులు నాయిమ్‌హద్దాద్ ప్రసంగించారు

సమస్యలు, యిబ్బందులు ఎదుర్కొంటున్న ఒక ప్రగతిశీల దేశానికి తోడ్పాటుగా మొదటిసారి ఒక ప్రగతిశీల దేశంలో ప్రదర్శన నిర్వహించినందుకు శ్రీమతి ముఖోపాధ్యాయ కృతజ్ఞతలను తెలియచేశారు

జరిగే దేశాలలోను, భారతదేశంలోను పొరుగు దేశాలలోను జరుగుతున్న పరిణామం ఒకదానినుండి ఒకటి వేరుచేయరాదని హద్దాద్ అన్నారు

భారతదేశ దీటైన శక్తియుత ప్రజాతంత్రానికి, స్నేహపాత్రులైన భారత ప్రజలకు హార్దిక మైత్రితమైన తోడ్పాటును అందజేస్తున్నామని యూదుదురాక్రమణలకువ్యతిరేకంగా అంతర్జాతీయ ప్రజల తోడ్పాటుగా శ్రీమతి ఇందిరాగాంధీ పై జరిగే దాడి ప్రకటనిస్తున్నామని హద్దాద్ అన్నారు

భారత జాతీయ ప్రగతిశీల శక్తులకు, ప్రజలకు ఇరాక్ ఒంటరిగా లేదని, వారికి మొత్తం ఇరాక్ ప్రజల తోడ్పాటు రంపై భారత దాడిని చేయాలని వున్నదని శ్రీమతి గాంధీకి తెలియ చేయవలసిందిగా ఇరాక్ మంత్రి అజీజ్ పరిషద్ భారత ప్రతినిధివర్గాన్ని కోరారు

భారతదేశం ప్రగతిశీల పంథాలో కొనసాగినంతకాలం అంతర్జాతీయ ప్రగతిశీల శక్తులతోపాటు ఇరాక్ ప్రజలు కూడ తమ తోడ్పాటును అందచేస్తామని ఆయనన్నారు

ఐయటకక్షుల తోడ్పాటుతో భారత ఉనికికి ప్రమాదం తెస్పిపెట్టిన మితవాదశక్తులకు వ్యతిరేకంగా పోరాటాలను శ్రీమతి ముఖోపాధ్యాయ వివరించారు

లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడి

బీరుట్, ఆగస్టు 28

ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు యీ రోజు లెబనాన్‌లోని పాలస్తీనా శరణార్థుల శిబిరంపై బాంబు దాడిని చేశాయి

ట్రాఫిక్ అదుపు ఏర్పాట్లు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 29

ట్రాఫిక్‌ను అదుపులో పెట్టేందుకు పట్టణంలో చర్యలు తీసుకుంటున్న

రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని పార్లమెంట్ మార్చరాదు

ప్రధాని ఎన్నికల కేసులో వాదనను కొనసాగిస్తూ రాజ్‌నారాయణ్ న్యాయవాది వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ప్రధాన మంత్రి, స్పీకర్ ఎన్నికల వివాదాలను న్యాయస్థాన విచారణ పరిధి నుండి తొలగించే 39 వ రాజ్యాంగ సవరణ చట్టం పార్లమెంటు ఇచ్చిన రాజ్యాంగ అధికార పరిధిలో చేసినట్లు భారతీయ రాష్ట్ర రాజ్‌నారాయణ్ న్యాయవాది శ్రీ శాంతి భూషణ్ నేడు సుప్రీం కోర్టులో పేర్కొన్నారు

ప్రధానమంత్రి ఎన్నికల కేసుపై 4 వ రోజు వాదనను కొనసాగిస్తూ పార్లమెంట్ ఆమోదించిన 39 వ రాజ్యాంగ సవరణ ఏకపక్షంగా లెజిస్లేటర్ అధికారాని వినియోగించుకోవడంగా శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు.

చట్టప్రకారం పరిపాలన, పౌరులందరికీ సమానత్వం కలిగించే ప్రజాతంత్ర రిపబ్లిక్ రాజ్యాంగంయొక్క మౌలిక స్వభావాన్ని ఈ సవరణ చట్టం ఉల్లంఘించిందని ఆయనన్నారు.

ఈ దశలో న్యాయమూర్తి శ్రీ కె. కె. మాత్యూ జోక్యం చేసుకుంటూ చట్టం ప్రకారం న్యాయస్థానాల పని అయినప్పటికీ ఒక పౌరుని రక్షించేందుకు కామన్‌వెల్త్‌కుగల అధికారాన్ని న్యాయవాది దృష్టికి తెచ్చారు. ఒక చట్టాన్ని రూపొందించే, సవరించే, రద్దుచేసేందుకు భారత పార్లమెంటుకుగల రాజ్యాంగ అధికారానికి పరిమితులేమైనా ఉన్నదా? అని శ్రీ మాత్యు ప్రశ్నించారు

భారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు రాజ్యాంగ అధికారం ఆర్టికల్ 368 క్రింద అపరిమితంగా లోబడివుండాలని శ్రీ శాంతి భూషణ్ అన్నారు.

బ్రిటన్ పార్లమెంటుకున్న విస్తృత సార్వభౌమాధికారం భారత పార్లమెంటుకు లేదు. ఒక అధికారం నిర్దిష్టంగా ఎగ్జిక్యూటివ్ అధికారం లేక జ్యూడిషియరీ అధికారం అయినప్పుడు అటువంటి అధికారాన్ని రాజ్యాంగంలో నిర్వచించిన అధికార విభజన ప్రకారం లెజిస్లేచర్ ఉపయోగించరాదు.

రాజ్యాంగాన్ని సవరించే హక్కుకూ పార్లమెంటుకు ఆర్టికల్ 368 కలిగించింది అయితే కేశవనందభారతి కేసులో మెజారిటీ తీర్పు ప్రకారం రాజ్యాంగం యొక్క మౌలిక స్వరూపాన్ని మార్చే, తొలగించే, ధ్వంసం చేసే సవరణలు పార్లమెంటు చేయరాదు. పార్లమెంటు రాజ్యాంగాన్ని చెల్లుబడి అయ్యే విధంగా మార్చవచ్చును. అయితే హైకోర్టులు, సుప్రీం కోర్టులకుగల అధికారాన్ని అరికట్టు చేయరాదు లేక అటువంటి అధికారాన్ని పార్లమెంటుయే నిరాకరించరాదు" అని శ్రీ శాంతి భూషణ్ అన్నారు

సార్వభౌమాధికారాన్ని విభజించవచ్చునా అని న్యాయమూర్తి శ్రీ యం హెచ్ బేగ్ ప్రశ్నించారు. రాజ్యాంగ సంస్థకు సంబంధించినంతవరకు లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషియల్ అధికారాన్ని అచ్చితంగా ఆయా భాగాలుగా విభజించవచ్చునా? అని ఆయన అడిగారు.

ప్రశ్నలో సార్వభౌమాధికారం వుండటానికి సంబంధించి వివాదమేమి లేదని న్యాయవాది అన్నారు. అయితే ప్రభుత్వం శాసన మూడు భాగాలలో ఏకక్కడాటికి సంపూర్ణ సార్వభౌమాధికారం వున్నదని చెప్పలేనికి వీలు లేదని శ్రీ శాంతిభూషణ్ పేర్కొన్నారు

ఒక పౌరునిపై జరిమానా విధించేందుకు గాను న్యాయఅధికారాన్ని పార్లమెంటు ఉపయోగించుకోరాదని అమెరికా రాజ్యాంగంలో స్పష్టమైన ప్రొవిజన్ వున్నదని న్యాయమూర్తి శ్రీ మాత్యూ అన్నారు.

చెల్లుబడి అయిన ఎన్నికను చెల్లుబడి కాదని, లేక చెల్లుబడికాని ఎన్నికను చెల్లుబడి అవుతుందని ప్రకటించడం వరకు రాజ్యాంగాన్ని సవరించే పార్లమెంటు రాజ్యాంగ అధికారంపై సుప్రీంకోర్టు నిర్ణయించాలి కోరారు. ఈ సమస్యపై ఎన్నికల ట్రిబ్యునల్, సుప్రీంకోర్టులకు అప్పీల్‌ల సమస్యలను స్పష్టంగా రాజ్యాంగంలో పేర్కొనటం జరిగిందని శ్రీ శాంతి భూషణ్ అన్నారు.

కోర్టువారి ప్రశ్నకు శ్రీ శాంతిభూషణ్ సమాధానమిస్తూ రాజ్యాంగంలోని ఒక అధికారిక ఒక క్లాజును చేర్చినంమాత్రాన రాజ్యాంగ సవరణగా పరిగణించరాదన్నారు. సవరించిన క్లాజు ఏమిటన్న దానిపై యిది ఆధారపడి వుంటుందన్నారు.

రాజ్యాంగ సంస్థ లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్ లేక జ్యూడిషియరీకు సంబంధించిన అధికారాన్ని రాజ్యాంగ సంస్థ ఎందుకు ఉపయోగించరాదనే కోర్టు వారి ప్రశ్నకు సమాధానమిస్తూ చట్టం ముందు అందరికీ సమానత్వం లేక రాజ్యాంగ మౌలిక స్వభావాలను మార్చేవిధంగా దానిని చేయరాదని శ్రీ శాంతిభూషణ్ అన్నారు.

ప్రస్తుత కేసులో న్యాయ సంబంధమైన సమస్యనే కోర్టు పరిశీలిస్తున్నదిగాని రాజకీయ సమస్యను కాదని న్యాయమూర్తి బేగ్ పేర్కొంటూ ఒకరు, యిద్దరు వ్యక్తులకు సంబంధించి చేసే బ్రొవిజన్ మొత్తం రాజ్యాంగాన్నే మార్చు చేస్తుందని భావించవచ్చునా అని ప్రశ్నించారు.

ఒకరిద్దరికి సంబంధించి చేసిన దానినే రాష్ట్రమంతటికి సంబంధించకూడా చేయవచ్చునని న్యాయవాది సమాధానమిచ్చారు. ప్రస్తుతం మున్న సమస్య జ్యూడిషియరీ అధికారాన్ని తొలగించే సవరణ అతరణలో రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని శ్రీ శాంతి భూషణ్ అన్నారు.

తన రాజ్యాంగ అధికారాన్ని అమలు పరచటంలో పార్లమెంటు ఒక అధికారాన్ని పదుర్వంలోని ఒక భాగంచుసుండి మరొక దానికి బదిలీచేసే అధికారం వున్నదా అని ప్రధాన న్యాయమూర్తి అడిగారు.

పార్లమెంటు అవిధంగా చేయవచ్చునని అయితే రాజ్యాంగంలోని 368 ఆర్టికిల్ పరిధులలోనే చేయాలని న్యాయవాది అన్నారు

చెల్లుబడిఅయ్యే రాజ్యాంగ సవరణద్వారా మినహా హైకోర్టులో పెండింగ్‌లోవున్న కేసులకు సంబంధించిన చట్టాలను చేసే అధికారం పార్లమెంటు అధికార పరిధిలో లేదని శ్రీ శాంతి భూషణ్ అన్నారు. చెల్లుబడిగాని ఎన్నికను చెల్లుబడిచేసే లేక చెల్లుబడి ఎన్నికను చెల్లుబడి కాకుండా చేసే చట్టాన్ని ఆమోదించడం కేవలం రాజ్యాంగ సవరణగా ఎరగణించరాదని చెప్పారు.

రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయస్థానాల నిర్ణయాన్ని మార్చు చేసిన పటన లేవైనా అమెరికాలో జరిగియా అని న్యాయమూర్తులు శ్రీ, మాత్యూ, శ్రీ కన్నాబిరన్ ప్రశ్నించగా తనకు తెలిసినంతవరకు అటువంటివేమి లేవని న్యాయవాది అన్నారు

ఎన్నికల పిటిషన్ల విచారణ పేరికను ఆర్టికల్ 329 ఎ రద్దుచేసినందున శ్రీ శాంతి భూషణ్ పేర్కొంటూ ఎన్నికల తరంగాన్ని అది చెల్లుబడి కాకుండా చేయలేదని చెప్పారు. ఈ ప్రొవిజన్‌లు రాజ్యాంగంలో వున్నాయని చెప్పారు.

న్యాయమూర్తి శ్రీ కన్నా ప్రశ్నకు సమాధానమిస్తూ సూత్రాలకు సంబంధించే పార్లమెంట్ వ్యవహరించాలిగాని వ్యక్తిగత కేసులకు సంబంధించకూడదని న్యాయవాది పేర్కొన్నారు.

రాజ్యాంగ పరిధి కేవలం లెజిస్లేటర్, ఎగ్జిక్యూటివ్ జ్యూడిషియరీలకు అధికారాలని కేటాయించినందుకు అయితే అధికారం ఎగ్జిక్యూటివ్ లేక జ్యూడిషియరీ అధికారాలలో ఏదో ఒక దానిని అది ఎన్నుకునే అధికారం లేదన్నారు.

ఆర్టికల్ 368 లో "సవరణ"అనేపదాన్ని సంకుచిత స్వభావంతో ఉపయోగించటం జరిగింది, అంటే రాజ్యాంగ వ్యవస్థలో ని మౌలిక లాగాలని ధ్వంసంచేసే లేక రద్దు చేసేదిగా సవరణవుండరాదని న్యాయవాది పేర్కొన్నారు.

రేపు తిరిగి విచారణ కొనసాగుతుంది.

ఆదాయపుపన్ను దాడులు పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 28

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి నాలుగు మాసాలలో దొంగిదబ్బు ఆస్తులకు వ్యతిరేకంగా దాడులు, సోదాలు 150 శాతం పెరిగాయి స్వాధీనం చేసుకోబడిన ఆస్తుల విలువ 60 శాతం పెరిగింది.

1975 ఎప్రిల్ నుండి జులై వరకు ఆదాయపు పన్ను అధికారులు వ్యాపార, తదితర నివాసాలలో 614 సోదాలు జరిపారు. 1974 అదే కాలంలో 220 1973 లో 160 సోదాలు మాత్రమే జరిగాయి. ఈ నాలుగు మాసాలలో సాక్ష్యాధారమైన ఆస్తులవిలువలో కూడా గణనీయమైన పెరుగుదల కనబడింది. స్వాధీనమైన ఆస్తుల విలువ రు. 8,28,82,791 వుండగా 1974 అదే కాలంలో రు 2,51,38 664,197.లో 1,28,42, 80 వుంది.

ఆదాయం, కార్పొరేషన్ పన్నుద్వారా వసూలైన మొత్తం రు. 149 కోట్లకు పెరిగింది గత సంవత్సరం మొదటి మూడు మాసాలలో రు 1 8 కోట్లు వసూలైంది.

ల్యాండ్ ట్రిబ్యునల్స్ చెలుబడి

కర్నాటక హైకోర్టు తీర్పు

బెంగుళూరు, ఆగస్టు 28

భూసంస్కరణల చట్టం క్రింద వివాదాల పరిష్కారానికి రాష్ట్రంలో 7 విధ కాలూకాలలో ఏర్పాటు చేసే ల్యాండ్ ట్రిబ్యునళ్ళు రాజ్యాంగరీత్యా చెల్లుబడి అవుతాయని కర్నాటక హైకోర్టు తీర్పు యిచ్చింది

ఈ తీర్పు ఒకే రిట్ పిటిషన్ పై యివ్వబడినప్పటికీ, ల్యాండ్ ట్రిబ్యునళ్ళు ఏర్పాటుచేసే చట్టబద్ధమైన అధికారాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పెట్టబడిన అనేక రిట్ పిటిషన్లకు కొట్టివేయడం జరుగుతుంది

కర్నూలుజిల్లా సుపారీ కాలూకా ప్రాదారి గ్రామానికి చెందిన ఒక భూస్వామ్య మహిళ పిటిషన్‌పై ఈ తీర్పు వెలువడింది

ప్రజాప్రతినిధులపై ఆరోపణల విచారణకు ఆర్డినెన్స్: కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ వెల్లడి

తిరువనంతపురం, ఆగస్టు 28

మంత్రులతో సహా ప్రజా ప్రతినిధులపై వచ్చే ఆరోపణల విచారణకు ప్రభుత్వం ఆర్డినెన్స్ తయారుచేసిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమీనన్ నేడు యిక్కడి ఎన్నికల బారిలో అన్నారు.

రాష్ట్రపతి ఆదేశం పొందిన అనంతరం ఆర్డినెన్స్ జారీ చేయబడుతుందని ఆయన అన్నారు.

"కేరళ ప్రజా ప్రతినిధుల (విచారణ) ఆర్డినెన్స్" ముసాయిదా ప్రకారం ముఖ్యమంత్రితో సహా శాసనసభ్యులు, దేవస్థానం బోర్డు అధ్యక్షులు, సభ్యులు, వక్ఫ్ బోర్డు చైర్మన్, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల చైర్మన్‌లు ఈసంస్థలలోని స్థాయీ సంఘాల సభ్యులు తదితరులను విచారించవచ్చునని ఆయన అన్నారు

చట్టబద్ధ కార్పొరేషన్లకు చెందిన అనధికార చైర్మన్‌లూ, మేనేజింగ్ డైరెక్టరూ, పంచాయితీ సర్పంచ్‌లూ రాష్ట్ర, ప్రాంతీయ రవాణాశాఖ పాలకవర్గాలకూడా ప్రతిపాదనలో వున్న ఆర్డినెన్స్ ప్రకారం ప్రజా ప్రతినిధుల క్రిందికి వస్తారు

అధికారులు లేకుండా ఆరోపణచేసినట్లు విచారణలో తెలినట్లయితే దరఖాస్తుదారుడు దుర్బుద్ధితో వ్యవహరించినందుకుగాను శిక్షింపబడతాడు అందుకు అరునెలల జైలు గానీ లేదా రు 2000 జరిమానా గాని చెల్లించాల్సి వుంటుందని శ్రీ మీనన్ వివరించారు.

కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు చెల్లన్లు, ఆ సంస్థలకు చెందిన స్థాయీసంఘ సభ్యులపై ఆరోపణలు చేస్తూ దరఖాస్తులు చేసినవారు రు. 500 లు, మిగతా ప్రతిప్రతివాదులపై దరఖాస్తు చేసినవారు రు. 1000 కొన్నవెంటనే జిల్లా జడ్జి చెల్లించాల్సివుంటుంది

ఆర్డినెన్స్ క్రింద ఏర్పాటు చేయబడే దరఖాస్తు సంఘానికి జిల్లా లేదా హైకోర్టు జడ్జి హోదాకు తక్కువ కానటువంటి న్యాయ అధికారిని నియమిస్తారు. వీరు రిటైరు అయిన జడ్జి కూడా కావచ్చు. మంత్రులపై విచారణకు రిటైర్ అయిన లేదా సర్వీసులోవున్న హైకోర్టు జడ్జిని నియమించడం జరుగుతుంది

మద్రాసులో సివిల్ సప్లయిస్ అసిస్టెంటు కమిషనర్ అరెస్టు

మద్రాసు, ఆగస్టు 28

బోగస్ రేషన్ కార్డులకు సంబంధించి ఆరోపణపై మద్రాసులో ఒక పౌర సరఫరాల అసిస్టెంటు కమిషనర్‌ను అవినీతి నిరోధక చట్టం క్రింద అవినీతి నిరోధక శాఖ విభాగం అధికారులు నేటి సాయంత్రం అరెస్టుచేశారు

ఈ సందర్భంగా 6 మంది చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు, ఒక హెడ్ క్లర్కు, ఒక రికార్డు క్లర్కులతో సహా 16 మంది అరెస్టు చేయబడినట్లు తర్వాత అవినీతి నిరోధక విభాగం పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. వైకుంఠ పత్రికా వారికి తెలియజేశారు

మిగిలిన 8 మంది డీలర్లు అధికారుల నుండి యీ కార్డులు కొన్నందుకు 'మీనా' క్రింద కస్టడీలోకి తీసుకోబడ్డారు

తయారు చేయబడిన మూడువేల బోగస్ కార్డులలో 2 వేలు అమ్మబడినట్లు శ్రీ వైకుంఠ్ తెలిపారు. ఒక్కొక్క కార్డు రు. 50 కు అమ్మారు.

దర్యాప్తు కొనసాగుతున్నది.

దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియను సదస్సు

విజయవాడలో

విజయవాడ, ఆగస్టు 28

దక్షిణ మధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ విజయవాడ డివిజన్ సదస్సు విజయవాడ సోనోజన్ హోటల్‌లో సెప్టెంబరు 7 న జరగనున్నది

సదస్సు నిర్వహణకు బ్యాంకు ఉద్యోగుల నాయకుడు శ్రీ పి. వి. రాజు అధ్యక్షులుగా, రైల్వే వర్కర్స్ నాయకులు శ్రీ వి అర్ శర్మ ప్రధాన కార్యదర్శిగా ఆహ్వాన సంఘం ఏర్పడింది.

20 అంశాల కార్యక్రమంఅమలులో నిర్వహించవలసిన పాత్రమగూర్చి, కార్మికుల డిమాండ్ల సాధనకూ, రైల్వే నిర్వహణ మెరుగుదలకు అనుసరించవలసిన పద్ధతులను యీ సదస్సు రూపొందిస్తుంది

ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కె. కుమారన్, దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తోళ్యభట్ల నత్యనారాయణ, దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. యస్ కుంటకర్ణి, దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి హెచ్. శివరామశర్మ యీ సదస్సుకు హాజరు కానున్నారు.

సదస్సు నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతినిధుల భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి

క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ వార్షికోత్సవం

విజయవాడ ఆగస్టు 28

విజయవాడ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ 41 వ వార్షికోత్సవం యీ నెల 24 న జరిగింది

వార్షికోత్సవ సభకు రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఆంజాషా అధ్యక్షత వహించారు. మద్రాసు సీస్ గుడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వాకిసి కొఠారి ప్రారంభోపన్యాసం చేశారు. వీసీ నటుడు శ్రీ శోభన్‌బాబు సంతాప ప్రకటించిన పెరిఫోన్ డైరెక్టరీ ఆవిష్కరించారు.

సంఘ కార్యదర్శి శ్రీ శేషప్రోలు వీరయ్యగుప్త సంఘ కృషిని వివరించారు అసోసియేషన్ నిర్వహిస్తున్న ధర్మ వైద్యశాలకానికి శ్రీ కొఠారి రు. 5 వేల విరాళం ప్రకటించారు.

నూతన అసీసు బేరర్లుగా ఎన్నికైన శ్రీ ఎచ్చిషలను వెంకట సుబ్బారావు, శ్రీ శేషప్రోలు వెంకటేశ్వర్లు, శ్రీ గోళ్ళ పానకాలరావు, శ్రీ తొండెపు హనుమంతరావులను సంఘ కార్యదర్శి శ్రీ శేషప్రోలు వీరయ్యగుప్త పుష్పమాలాలంకృతులను చేశారు.

అధ్యాపకులకు వక్తృత్వ పోటీ

విజయవాడ, ఆగస్టు 28

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎటమట శ్రీ అమరావతి నికేతన్ అధ్వర్యాన ఉదయం 9 గంటలకు విజయవాడ మున్సిపాలిటీ, కంకిపాడు పంచాయితీ సమితిలలోని అధ్యాపకులకు వక్తృత్వ పోటీ ఏర్పాటు చేయబడింది

"ద్వాదశ మాత్రప్రణాళిక, అధ్యాపకుని పాత్ర" అన్న అంశంపై యీ పోటీ జరుగుతుంది.

ట్రాటస్కీయిస్టు మంత్రుల తొలగింపుకై సిరిమావో సిఫార్సు

కొలంబో, ఆగస్టు 29

శ్రీలంక మంత్రివర్గం నుండి ముగ్గురు ట్రాట్‌స్కీయిస్టు మంత్రుల తొలగింపుకు ప్రధాని శ్రీమతి సిరిమావో అధ్యక్షుడు గోల్లవకు సిఫార్సు చేశారని అభిజ్ఞ వర్గాల కథనం

అమె నేడు సాయంత్రం అధ్యక్షుడితో కలుసుకున్నారు.

సమసమాజ తయారైన ముగ్గురు మంత్రులకు కొత్త పోర్టుఫోలియోలు శీఘ్రంగా కేటాయించారు అయితే, రాజీనామా నివ్వనందున సిరిమావో అడుగుజాడలకు కూడా వీరికరించారు.

కమ్యూనిస్టు పార్టీ, ట్రాట్‌స్కీయిస్టు పార్టీల విజ్ఞప్తులపై బహిరంగ సభలు, రాగస్వాములైన మూడు పార్టీల సమావేశం నిన్న 5 గంటలసేపు జరిగింది.

సభలు — సమావేశాలు

తెనాలి తాలూకా స్వాతంత్ర్య సమర యోధుల (పెన్షనర్స్) సమావేశం ది 1-9-75 సోమవారము తెనాలి మునిసిపల్ రిక్రియేషన్ క్లబ్‌లో జరుగుతుంది.

* * *

పెట్టెంబరు 2 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకువిజయవాడ చంద్రంబిల్డింగ్స్‌లో కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి విస్తృత సమావేశం జరుగుతుంది బ్లాక్ కాన్సెప్ట్ సత్యంబాబు విజయవాడ ఎట్టణ సమితిసభ్యులకు ఆహ్వానించబడినారు. సమావేశంలో శ్రీ దాసరి నాగభూషణరావు జాతీయ సమితి నిర్ణయాలను వివరిస్తారు.

* * *

ఆంధ్ర నాటకరంగ వైతాళికులు డా॥ గరికిపాటి రాజారావు 12 వ వర్ధంత్యుత్సవము ప్రెస్ వర్కర్స్ కల్చరల్ యూనిట్ శ్రీ నాగభూషణ కల్చరల్ అసోసియేషన్ల ఆధ్వర్యములో ది 8-9-75 వ తేదీన రాజమండ్రిలో జరుగుతుంది.

పశ్చిమగోదావరిజిల్లా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ

ఏలూరు, ఆగస్టు 27

పశ్చిమగోదావరిజిల్లా ఫాసిస్టు వ్యతిరేక మహాసభ యానెల 31 వ తేదీన ఏలూరులో జరుగుతుంది దీనిలో విద్యామంత్రి శ్రీ నుండిలి వెంకటకృష్ణారావు, శ్రీ బాపిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ చంద్రశేఖర్, శ్రీ కె. యస్. మహేంద్ర, శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ ముక్కామల నాగభూషణం, శ్రీ ఇందుకూరి సుబ్బారాజు ప్రభృతులు పాల్గొంటారు.

వేలము ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియచేయునదేమనగా, పాల్వంచ అటవీ శాఖ కార్యాలయమునకు చెందిన కలప, వంటచెరుకు నరికి బాట్లుగా పాల్వంచ టింబరు డిపోలో పెట్టి, అటవీ శాఖాధికారి పాల్వంచగారిచే ది 12-9-1975 శుక్రవారము ఉదయము 11-00 గంటలకు పాల్వంచ టింబరు డిపోలో వేలము వేయబడును

ఇతర వివరములు వేలములో పాల్గొనువారు పాల్వంచ అటవీ శాఖాధికారి డిపార్ట్‌మెంటల్ ఎక్స్‌క్లూసివ్‌గారివద్ద నుండి తెలుసుకొనవచ్చును.

(సం.) వి. వి. కృష్ణమూర్తి,
అటవీ శాఖాధికారి,
డిపార్ట్‌మెంటల్ ఎక్స్‌క్లూసివ్, పాల్వంచ.
DIPR 1044/75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - ప్రజాపనులశాఖ
సీటిపారుదలశాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము - నెల్లూరు సర్కిల్ నెల్లూరు

చిట్ టెండరు నోటీసు

నెం. 4/1975-76 కు సవరణ

పనిపేరు: నెల్లూరుజిల్లా, ఉదయగిరి తాలూకా, గండిపాలెం గ్రామ సమీపమున పిల్లాపేరుకు అడ్డముగా నిర్మింపనున్న రిజర్వాయరుకు స్పిల్‌వే రెగ్యులేటరు నిర్మించుట

	పాతది	సవరించినది
1 టెండరు తీసుకొను తేది	29-8-1975	29 9-1975
2. టెండరు డాక్యుమెంటు అత్యముగు తేది	22-8 1975	22-9-1975
3. దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది	26-8-1975	26 9-1975
టెండరు ధరావతు రుసుము	రు 1 72,500/-	75 000/-

బి.వి. రెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరు సర్కిల్, నెల్లూరు

DIPR 1045/75

వర్షాకాలంలో దుర్భరంగా తయారైన రాజమండ్రి రోడ్లు

రాజమండ్రి, ఆగస్టు 28

రాజమండ్రిలో పలు ప్రాంతాలు ఈ వర్షాకాలంలో వీధులు, రోడ్లు, బస్‌స్టాండుల్లో నీరు నిలిచిపోయి వేలాదిమంది నడిచే ప్రాంతాలు బురద కుళ్ళుతో నిండిపోయి దుర్భరంగా తయారైనాయి.

కొటిపల్లి బస్‌స్టాండులో రోజూ వేలాది మంది ప్రయాణీకులు ఇక్కడకు రాకపోకలు జరుపుతారు. రోడ్డు పక్కన నీటిగుంటలు బస్సులు ఆగే స్థలమంతా బురదతో నిండిపోతుంటే నీళ్ళగుంటలు ఎర్రబడివున్నాయి. ఆ ప్రక్కనే పెట్రోలు బంకు ఎదురుగా రోడ్డుకు గోతులు పడి పెద్ద నీటి గోతులు ఏర్పడివున్నాయి. అలాగే చౌకవరం బస్‌స్టాండు కూడావుంది దేవీ చౌకనుంచి తుమ్మలావ పోయే రోడ్డుమీదకి సరియైన డ్రైన్ లేని కారణంగా రోడ్డుమీదకి పైదుకొల్వా నీళ్ళుచేరడం, వర్షంపడితే రోడ్డు నడవళక్యం కాకుండా తయారైంది. గుండు జారి వీధిలో పర్లం కురుస్తే ఆవీధి కుళ్ళు చత్తాపదారంతో నర్వపునీరు పైతరఫులే తయారౌతోంది. అలాగే ఇసిపేట, 6 వ వార్డు, ఇతరత్రా అనేక ప్రాంతాలు ఇలాగే వున్నాయి.

వర్షం తగ్గాక ఈ నడిరోడ్డు నీళ్ళగోతులలో దోమల సంతానం లక్షల సంఖ్యలో వృద్ధిచెంది యథేచ్ఛగా కావురం చేస్తున్నాయి. పట్టణంలో నానాటికీ అనారోగ్యకర వాతావరణం భరించరానిదిగా తయారైంది.

20 అంశాల కార్యక్రమంఅమలులో నిర్వహించవలసిన పాత్రమగూర్చి, కార్మికుల డిమాండ్ల సాధనకూ, రైల్వే నిర్వహణ మెరుగుదలకు అనుసరించవలసిన పద్ధతులను యీ సదస్సు రూపొందిస్తుంది

ఇండియన్ రైల్వే వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కె. కుమారన్, దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తోళ్యభట్ల నత్యనారాయణ, దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి. యస్ కుంటకర్ణి, దక్షిణమధ్య రైల్వే వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ పి హెచ్. శివరామశర్మ యీ సదస్సుకు హాజరు కానున్నారు.

సదస్సు నిర్వహణకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రతినిధుల భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి

'బాలాజి బ్యాంకు' ఏర్పాటు

శ్రీ వివర్తి సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 27

తిరుపతి దేవస్థానం 'బాలాజి బ్యాంకు' అనే పేరుతో సొంత బ్యాంకును దేశవ్యాప్తంగాలేదా విదేశాలలో ఏర్పాటుచేసుకోవడానికి అనుమతిస్తాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ శ్రీ యస్ వెంకటసుబ్బయ్య సూచించారు

శ్రీ సుబ్బయ్య నేడు ఆర్థికమంత్రి వి సుబ్రహ్మణ్యంను కలుసుకొని పై విషయాన్ని సూచించారు.

ఈవిషయాన్ని మంత్రిత్వశాఖ పరిశీలిస్తుందని ఆర్థిక మంత్రి ఆయనకో చెప్పారు.

తిరుపతి దేవస్థానానికి మనీయార్డరు ద్వారా లక్షలాది భక్తులు సంపే కానుకలను ఎక్కడికక్కడ అ బ్యాంకుల్లో జమ కట్టడానికి వీలుంటుందని శ్రీ సుబ్బయ్య తెలియచేసారు.

అంతేగాకుండా తిరుపతి దేవస్థానం ప్రతి సంవత్సరం దాదాపు రు 3 కోట్ల నిధులను ఆ బ్యాంకులో డిపాజిట్‌గావుంచి గ్రామీణ ప్రజలకు రుణ సదుపాయాలు కల్పించేందుకు వీలు ఏర్పడుతుందని అన్నారు.

రేపత్యా యత్నంలో 5 గురిపై చార్జిషీటు

న్యూఢిల్లీ, ఆగస్టు 28

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎ.ఎన్ రేపై మార్చి 20 న హత్యా ప్రయత్నం చేసిన ఐదుగురు వ్యక్తులపై కేంద్ర నేర పరిశోధకులు (సి. బి. ఐ) నేతృత్వాన చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ముందు చార్జిషీటు దాఖలు చేసింది

ఆ ఐదుగురు వ్యక్తులు:అవధూత్ సంతోషానంద్, అవధూత్ సుదేవానంది (ఆనంద్ మార్గీయులు), విక్రమ్ ఉరఫ్ జగదర్‌దాస్, రాంజనమద్వివేది ఉరఫ్ రంజన్ ద్వివేది, రాం నాగినప్రసాద్.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం మార్చి 20 న ప్రధాన న్యాయమూర్తి ఇంటికి వెళ్ళుతుండగా వీరు కుట్రపన్ని ఆయనపై కాల్పులు జరిపారు. ఆయన కారుపై రెండు గ్రెనేడ్లు విసిరారు అయితే అ బాంబులు పేలలేదు.

నేరస్తులలో ఒకరు భగవాన్‌దాస్ రోడ్డు వైపు పరిగెత్తగా, కారులోవున్న సుప్రీం కోర్టు జమేదార్ శ్రీ జాతూనంద్, మరి కొందరు వెంటనే దగా నేరస్తుడు చెప్పులు వదిలి పారిపోయినట్లు సీ బి ఐ. పేర్కొన్నది

వీరంతా ప్రత్యేకించి సంతోషానంద్ అవధూత్, సుదేవానంది అవధూత్ ఆనంద్ మార్గ్ అనుచరులని సి బి.ఐ తన దర్యాప్తులో నిర్ధారణమైనట్లు వెల్లడించింది

సంతోషానంది అవధూత్ ఢిల్లీలోని ఆనంద్‌మార్గ్‌కు చెందిన ప్రధానకేంద్రం విని మయ సిద్ధాంత సంస్థలో నియమితుడయ్యాడు. ఆనంద్‌మార్గీ గురువైన ప్రభాత్ రంజన్ సర్కార్ ఉరఫ్ ఆనంద్‌మూర్తిపోటించిన నిదానమిది.

ఐదుగురు మాజీ ఆనంద్‌మార్గీయుల హత్యా సంబంధంలో 1971 డిసెంబరు 29న సీ ఆర్ సర్కార్ ఉరఫ్ ఆనందమూర్తి మరికొందరు అరెస్టు కావడినట్లు ప్రాసిక్యూషన్ తెలిపింది

ఆయనకు బెయిల్ యిచ్చేందుకు శ్రీ రే అధ్యక్షతన వున్న సుప్రీంకోర్టుబెంచి 1974 మార్చి 25న హైకోర్టు అప్పీలుకు తిరస్కరించింది ఆ తర్వాత క్రిమినల్ ట్రాన్స్‌ఫర్ పిటిషన్ కూడా సుప్రీంకోర్టు పరంది నిరాకరించిందని ప్రాసిక్యూషన్ వివరించింది.

ముద్దాయిలో ఒకడైన రంజన్‌ద్వివేది ట్రాన్స్‌ఫరీ పిటిషనర్ ఉరఫున ఈ కేసులో జూనియర్ లాయరుగా పని చేశారు.

తమ గురువును పట్టరీత్యాగాని,రాజ్యాంగ రీత్యాగాని విడుదల చేసుకోవటంలో విఫలుడైన ఆనందమూర్తి అనుంగు శిష్యుడు అవధూత్ సంతోషానంద్ నిరాశా, నిస్పృహలకు లోనై తమ లక్ష్యాన్ని కోల్పోవటం, పరిపాలనా అధికారులను భయోత్పాతానికి గురిచేయటం ద్వారా తన లక్ష్యాన్ని సాధించవచ్చునని భావించినట్లు ప్రాసిక్యూషన్ పేర్కొన్నది

తమ దర్యాప్తు సమయంలో ఢిల్లీలో ముద్దాయిల రహస్యస్థావరాలు కనుగొనటం జరిగిందని సీ. బి. ఐ తెలిపింది. ప్రధాన న్యాయమూర్తిపై బాంబుదాడి దేశంలో "హింసాయుత విప్లవ కార్యకలాపాలకు నాందిగా పేర్కొంటూ ప్రచురించబడిన ఉత్తరాలను కూడా సీ. బి. ఐ సేకరించింది. ఆ ఉత్తరాలలో జె పి ఉద్యమ

రేడియో

ఆదివారం ఆగస్టు 31
శక 1897 క్రోధి శ్రావణ బహుళ 9

హైదరాబాద్ (ఎ)

401.4 మీ (740 కి హె)

6.00 వందేమాతరం 6.10 భక్తిరంజని నారాయణాచార్య ఎస్ ఎస్ రాజశేఖరుల కృతులు 7.10 అమ వాణి బాణకర్యస్య అష్టాష్టకం అనురాధ మూగ, రాజనీతి ఎస్ - టి విశ్వనాథశర్మ ప్రవచనం 8.20 బి ఆర్ సి అయ్యంగారి గాత్రం 9.30 మీరు కోరిన పాటలు 1.0 త్రిసీమ, 2.10 బాల నోదం 3.00 హంపీ సుందరి నాటిక 4.30 వెంకటేష్ గోడవిండి ఎస్ ఎస్ శ్రీనివాస్ - బుపు-యుగళం 7.45 ఈ మాసపుపాట-కుటు బగాత (సీయెల్) రచన కె వేణు ఎమ్ చిత్తరంజన్ 8.30 జానపదగేయాలు 8.40 లలిత సంగీతం - పేదవని, మోహన్ రాజా విజయలక్ష్మీశర్మ 9.15 చిత్రసీమ 9.30 హరికథ 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

307.1 మీ (840 కి హె)

6.00 వందేమాతరం, సుప్రభాతం ప్రసార విశేషాలు 6.05 భక్తిరంజని దేశభక్తి గేయము సూర్యస్తుతి స్వస్తి గీతాలు 7.30 వెనకటి 7.4 హిందీ పాఠం 8.20 బొమ్మలు 9.10 యస, వసుంధరాదేవి - గాత్రం ద్వారం మంగళాపురం - వయొలిన్, కె జ్ఞానానందం - మృదంగం 11.40 చిత్రతరంగిణి - బుద్ధిమంతుడు, సంపూర్ణ రామాయణం సప్త స్వరాలు 1.20 చిత్రతరంగిణి అభిమాన వతి అమ్మాయిలూ జాగ్రత్త, అన్నదమ్ముల కథ 2.10 ఎస్ నిహెచ్ కృష్ణమాచారి - వయొలిన్, తదలవాడి కృష్ణమూర్తి-మృదంగం 3.00 నాటకం 5.0 హైదరాబాదు వలె 6.30 యువవాణి 7.40 పురాణ కాలక్షేపం 8.00 ఈమాసపు పాట 8.0 సీతాపతిగారి సంసారం కుటుంబగాథ (సీయెల్) రచన కె వేణు గోపాలరావు 8.15 సమస్యా పూరణం 8.30 జానపద గేయాలు 9.30 హరికథ (కడప నుండి) 10.30 ప్రసార సమాప్తి

విశాఖపట్టణం

322.6 మీ (936 కి హె)

ప్రసారము - I

6.00 వందేమాతరం, మంగళధ్వని 6.01 భక్తిరంజని నవగ్రహ స్తోత్రం, భజగోవింద శ్లోకాలు, మలయాళ భక్తి గేయం క్రైస్తవ భక్తిగేయాలు 6.40 పుష్పాంజలి గృహలక్ష్మి, శ్రీకృష్ణ విజయం

ప్రసారము II

1.20 మధురిమ గుండమ్మ కథ

(I, II ప్రసారాలలో మిగిలా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

6.40 చిత్రరంజని - మాయింటి దేవుడు లేనివనులు, చిత్రగీతాలు 8.45 మనోరంజని శ్రోతలు కోరిన పాటలు 10.30 జానపదావరణ నూతన, ప్రసార సమాప్తి

(మిగిలా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

333.3 మీ (900 కి హె)

ప్రసారము I

6.00 వందేమాతరం 7.4 సంగీతామృతం ఎమ్ బాలమురళీకృష్ణ-గాత్రం 9.30 అభిరుచి - శ్రోతలు కోరిన పాటలు

ప్రసారము II

1.10 చిత్రజగత్తు అభిమానవంతులు కొత్త కాపురం, మూగనోము

ప్రసారము

5.30 రాగరంజని - భక్త జయదేవ శ్రీ రామాంజనేయ యుద్ధం, విచిత్రవివాహం భక్త తుకారాం యశోదకృష్ణ, శ్రీ కృష్ణ విజయ 9.30 హరికథ

(మిగిలా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

వనస్పతి పరిశ్రమకు ద్విపక్షకమిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 29

ముడి పదార్థాలు, విద్యుత్‌తోసహా ఉత్పత్తికి సంబంధించిన సమస్యలు పరిష్కారానికి వనస్పతి పరిశ్రమకు సంబంధించి జాతీయ స్థాయిలో యజమానులు, ఉద్యోగుల ప్రతినిధులతో ద్విపక్ష కమిటీని నేడిక్కడ ఏర్పాటు చేశారు.

ఈ రోజు ఇక్కడ జరిగిన త్రైపక్ష సమావేశంలో యీ కమిటీని ఏర్పాటుచేశారు వ్యయాన్ని తగ్గించటం, దుబారాను తగ్గించటానికి సంబంధించిన సమస్యలను కూడ కమిటీ పరిశీలిస్తుంది.

ఉమ్మడి పేరు నారాలకు సంబంధించిన సమస్యను సాధారణంగా ఈ కమిటీ చేపట్టదు. ఈ సమస్యను కర్మాగారాలే తగిన స్థాయిలో చర్చించి పరిష్కరించటం జరుగుతుంది.

సమావేశానికి అధ్యక్షత వహించిన కార్మిక మంత్రి శ్రీ రఘుమారెడ్డి మాట్లాడుతూ భయోత్పాతం విధానాన్ని వదిలిపెట్టాలని కోరారు. ప్రజలు ఉపయోగించే అత్యవసర వస్తువైన వనస్పతిని తగ్గింపు ధరకు ఉత్పత్తి చేయటం కార్మికుల, యజమానుల బాధ్యతని చెప్పారు

త్వరలో ముఖ్య కేంద్రాలలో విడుదల!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్

పల్లెటూరి బావ

నిర్మాత: ఎ.వి.సుబ్బారావు దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ

నేడే మద్రాసు "సిల్వర్ జుబ్లీ" హీరోల సంచలన యాత్ర!
ఉదయం అబిడో!

విజయవాడ: అప్సర (A.C)
గుంటూరు: రంగమహల్
వైజాగ్: నవరంగ్

ఉదయకిరణా
సునీత దత్
వినోదమేవా
జితేంద్ర
రీనారాయ్
మాస్టర్ మీచటర్జీ
నటించిన
పూర్తి సాంఘిక
యాక్షన్
చిత్రం!

1975 సం॥ సూపర్‌హిట్!



నేడే విడుదల!
మ్యాట్నీతో ప్రారంభం!

విజయవాడ	రామాటాకీస్
గుంటూరు	కృష్ణమహల్
వైజాగ్	అలంకార్ థియేటర్
రాజమండ్రి	కుమారీ పిక్చర్ పాలెస్
కాకినాడ	విజయ్ టాకీస్
మచిలీపట్నం	రామకృష్ణ టాకీస్
గుడివాడ	గంగా మహల్
భీమవరం	నటరాజ్ థియేటర్
ఏలూరు	శ్రీగోపాలకృష్ణ టాకీస్
ఒంగోలు	శ్రీజయరాం టాకీస్
* * * *	
కర్నూలు	అలంకార్
కడప	శ్రీనివాస పిక్చర్ పాలెస్
బళ్ళారి	రాధిక (A.C)
నంద్యాల	ప్రతాప్ పిక్చర్ పాలెస్
ప్రొద్దుటూరు	వెంకటేశ్వర పిక్చర్ పాలెస్
* * * *	

మధురమైన పాటలతో
అందర్నీ ఆనందపరిచే
పూర్తి వినోదాత్మక
రంగుల చిత్రం!



A BOOK TO STUDENTS SEEKING ADMISSION IN
M. Com. COURSES

Students can appear privately for the M. Com. Examination of any University including Andhra University (approved) Even III Class B.Com graduates are eligible – Excellent coaching will be given by experienced Professors and Lecturers. Apply with a self-addressed envelope to

Meduri Satyanarayana
Correspondent,
MEDURI COLLEGE OF COMMERCE,
RAJAHMUNDRY-3.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం DS/W/B2A/16/75

ఈ క్రింది పనులకు సీల్డు పబ్లిక్ టెండర్లు 17-9-75న 15-00 గంటల వరకు ఈ క్రింది సంతకం దారునిచే కోరబడుచున్నవి.

టెండరు నెంబరు	వివరాలు	మరుదు విలువ	ఎర్నెస్టుమనీ డిపాజిట్
86/75	సంద్యాల-ప్రతిపాదించబడిన స్టాఫ్ క్వార్టర్లు టైపు II-4 యూనిట్లు (4 యూనిట్ల ఒక బ్లాకు, టైపు I యూనిట్స్ (యూనిట్ల బ్లాకు ఒకటి)	రు 60,000/-	రు 1,008/-
87/75	కొనకొండ-ప్రతిపాదించబడిన స్టాఫ్ క్వార్టర్లు టైపు III-1 యూనిట్స్, టైపు II- యూనిట్స్ (2 అయిటంలు మాత్రమే)	58,000/-	1,450/-

టెండరు పారములు కొరకు డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్ బ్రాంచ్) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి కార్యాలయంలో స్వయంగా తీసుకొనెటట్లయితే రు 10/- లేక పోస్టుద్వారా కావలసినట్లయితే రు 12/- చెల్లించి పొందవచ్చును టెండరు పారము ఖరీదును డివిజనల్ క్యాషియర్ (వీ) దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ లేదా దక్షిణమధ్య రైల్వే విజయవాడ లేదా దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టర్ కైనా చెల్లించి పొందవచ్చును నిండు సీలుదను టెండరు పారములు ఎ పుట కొరకు పెట్టుకొను అభ్యర్థనతో జతపరచి టెండరు దారుని పూర్తి చిరునామా క్రాసివంపాలి టెండరు పారం ఖరీదు తిరిగి ఇవ్వబడదు ఇది లోగడ ప్రచురించిన టెండరు నెం)

టెండరు పారములు తిరిగి చేయుటకు ఆఖరు తేదీ	పోస్టుద్వారా 8-9-75 స్వయంగా 10-9-75
ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెల్లించుటకు ఆఖరు తేదీ	16-9-75
టెండర్లు దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	17-9-75 15-00 గంటలు
టెండర్లు తెరచు తేదీ సమయం	17-9-75 15-30 గంటలు

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ

P U B 230/75-76

4 వ వారం

నభూతో నభవిష్యతి!
నాటికి నేటికి
రేపటికి
అగ్రశ్రేణి చిత్రం!

కృష్ణ సమర్పించు పద్మాలయా పిక్చర్స్
PADMALAYA PICTURES

దేవుడు చేసిన మనుషులు

కథ-నిర్మాత: జి.హనుమంతరావు దర్శకత్వం: వి.రామచంద్రరావు B.A (HONS) నిర్వహణ: జి.ఆదిశేషగిరిరావు B.Sc, ఈస్ట్‌మన్ కలర్
ఆంధ్ర తారకరామా ఫిలింస్, లిమిటెడ్ నవభారత్ ఫిలింస్, సైజాం శ్రీతారకరామా ఫిలింస్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ పి. రామకోటారావు ముద్రణ స్వతంత్ర అర్జున ప్రింటర్స్, విజయవాడ-520104 R. No 1138/57.